మీకు ఆస్థి ఉండి
తగినంత రుణ సదుపాయం
పొందలేక పోతున్నారా?
ఉచిత సలహాలకై
మమ్మల్ని సంప్రదించండి
6303988189

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 295 విశాఖపట్నం, 16 సెప్టెంబరు 2022 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur

58 ఏళ్లలో చంద్రబాబు ఏ రోజూ ఇలా చేయలేదు

అమరావతి: అభివృద్ధి చేయని, చేయలేని ప్రాంతం గురించి ఉద్యమం చేసుతో డ్రామాలు చేస్తున్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కట్టని రాజధాని గురించి, కట్టలేని గ్రాఫిక్స్ గురించి ఉద్యమాలా అని ప్రశ్నించారు. 1956-2014 వరకు 58 ఏళ్లలో చంద్రబాబు ఏ ఉద్యమం చేయలేదు. వెయ్యి రోజులుగా కృత్రిమ, రియల్ ఎస్టేట్ ఉద్యమం నడిపిస్తున్నారు. ఎవరి అభివృద్ధి కోసం ఈ ఉద్యమాలు?. అమరావతి రాజధాని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల కోసం కాదు.. కేవలం పెత్తందారుల సొంత అభివృద్ధి కోసమేనని సీఎం జగన్ తెలిపారు.

ఆ నిధులన్నీ ఏమయ్యాయి?

నవరత్నాల ద్వారా రూ.లక్షా 65వేల కోట్లు డీబీటీ ద్వారా లబ్ధిదారులకు అందించాం. అవినీతికి తావులేకుండా నేరుగా అకౌంట్లలో వేశాం. చంద్రబాబు హయాంలో రైతుభరోసా ఎందుకు లేదు?. 31 లక్షల ఇళ్ల పట్టాలు ఎందుకు ఇవ్వలేదు?. 21 లక్షల ఇళ్లు ఎందుకు నిర్మించలేదు?. బాబు హయాంలోనూ, ఇప్పుడు ఒకే బడ్జెట్ ఉంది.. మరి ఆ నిధులన్నీ ఏమయ్యాయి?. చంద్రబాబు హయాంలో ఇన్ని పథకాలు ఎందుకివ్వలేదు?. ఆనాడు దోచుకో పంచుకో తినుకో అన్నట్లు సాగింది.

పెత్తందారీల మనస్తత్వాలు ఇలా..

బినామీ భూములు ప్రాంతమే రాజధానిగా ఉండాలనేదే పెత్తందారీల మనస్తత్వం. పచ్చళ్లు అమ్మినా మా వారి పచ్చళ్లే (మిగతా 2లో)

టీడీపీ నేతల చేతుల్లోనే అమరావతి భూములు: బుగ్గన

ఏపీ అసెంబ్లీ సమావేశాల తొలిరోజు వాడీవేడిగా ప్రారంభమైంది. ఉదయం ప్రశ్నోత్తరాల సమయం తర్వాత మధ్యాహ్నం అభివృద్ధి వికేంద్రీకరణపై స్వల్పకాలిక చర్చ చేపట్టారు. ఇందులో ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మరోసారి మూడు రాజధానుల ఆవశ్యకతపై కీలక ప్రసంగం చేశారు. అమరావతిలో రాజధాని కేంద్రీకృతం కావడం వల్ల జరిగే నష్టాల్ని మరోసారి ఏకరువు పెట్టారు.

గతంలో శివరామకృష్ణన్ కమిటీ నివేదికను పక్కనబెట్టి చంద్రబాబు ప్రభుత్వం అమరావతిని ఎలాతెరపైకి తెచ్చిందో మొదలుపెట్టి అక్కడి నుంచి చోటు చేసుకున్న పరిణామాల్ని ఒక్కొక్కటిగా వెల్లడించారు. అమరావతిలో ఇన్ సైడర్ ట్రేడింగ్ జరిగిందని, ఇందులో టీడీపీ నేతలు అనుచిత లబ్ధి పొందారని (మిగతా 2లో)

రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై హత్యాయత్నం!

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై మరోసారి 'హత్యాయత్నం' జరిగింది. ఆయన ప్రయాణిస్తున్న కారుపై 'బాంబు దాడి' జరిగిందని, ఈ ప్రమాదం నుంచి ఆయన సురక్షితంగా బయట పడ్డారని జనరల్ జీపీఆర్ టెలిగ్రామ్ ఛానల్ పేర్కొంది. ఇంటికి తిరిగొస్తున్న సమయంలో పుతిన్ కారు ముందువైపు ఎడమ చక్రం భారీ శబ్దంతో పేలిందని, అప్రమత్తమైన సిబ్బంది కారు నుంచి పొగ వస్తున్నప్పటికీ ఆయన్ను వేరే ప్రాంతానికి తరలించారని వెల్లడించింది. పుతిన్ కు ఎటువంటి ప్రమాదం సంభవించలేదని, ఆయన అధ్యక్ష నివాసానికి వెళ్లారని తెలిపింది. ఘటన జరిగిన సమయంలో పుతిన్ కాన్వాయ్‌లోని తొలి ఎస్కార్ట్ కారుకు అంబులెన్స్ అడ్డుగా రావడంతో రెండోకారు ఆగకుండా వెళ్లిపోయింది. ఈ ఘటన ఎప్పుడు జరిగిందనేది తెలియరాలేదు. ప్రమాదం జరిగిన తర్వాత మాత్రం (మిగతా 2లో)

ధర్మారెడ్డికి ఏపీ హైకోర్టులో ఊరట

టీటీడీ ఈఓగా నియామకాన్ని సమర్థిస్తూ కీలక తీర్పు

అమరావతి: ఏపీ ధర్మారెడ్డికి ఏపీ హైకోర్టులో పెద్ద ఊరట లభించింది. టీటీడీ ఈఓగా ఆయన నియామకాన్ని సమర్థిస్తూ కీలక తీర్పునిచ్చింది. అదనపు ఈఓగా ఉన్న ధర్మారెడ్డిని ఈఓగా నియమించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన రిట్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. టీటీడీ ఈఓగా నియమించేందుకు ఆయనకు అన్ని అర్హతలు ఉన్నాయని కోర్టు తేల్చిచెప్పింది. ఈ పిటిషన్‌ను తిరుపతికి చెందిన నవీన్ కుమార్ రెడ్డి దాఖలు చేసి.. ధర్మారెడ్డిని అదనపు ఈఓగానే కొనసాగించేలా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు.తిరుపతి తిరుమల దేవస్థానానికి డిప్యుటేషన్‌పై 2019 లో ఏపీ ధర్మారెడ్డి వచ్చారు. ఆయన 1991 లో ఇండియన్ డిఫెన్స్ అండ్ ఎస్టేట్స్ సర్వీస్ గ్రూపు-ఏ సర్వీసులో యూపీఎస్సీ ద్వారా చేరారు. కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాలశాఖ 2019 లో ఆయనను కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు డిప్యుటేషన్‌పై పంపింది. ఈ ఏడాది మే 14 తో ఆ డిప్యుటేషన్ కాలపరిమితి కూడా ముగిసింది. అయినప్పటికీ ఆయనను వెనక్కి పంపకుండా అదనపు ఈఓ స్థాయి నుంచి ఈఓగా పోస్టింగ్ ఇచ్చారు.కాగా, ఐఈఎస్ అధికారి అయిన ధర్మారెడ్డికి జిల్లా కలెక్టర్ స్థాయి అర్హత లేదని, అలాంటప్పుడు ఆయనను టీటీడీ ఈఓగా ఎలా నియమిస్తారంటూ (మిగతా 2లో)

విద్యార్థులు దేశం గర్వించదగ్గ ఇంజినీర్లుగా ఎదగాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఇంజినీరింగ్ విద్యనభ్యసించే విద్యార్థులంతా మన దేశానికి ఉపయోగపడే మంచి ఇంజినీర్లుగా తీర్చిదిద్దబడాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఆకాంక్షించారు. స్థానిక డాడి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ(డైట్) కళాశాలలో స్వర్గీయ భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకొని ఇంజినీర్స్ డే వేడుకలు-2822 గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా డైట్ కళాశాలలో చదువుతున్న ఇంజినీరింగ్ విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టుల తయారుచేసి ప్రదర్శించారు. వీటిని వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎస్పీ గౌతమి శాలి, ఎస్ఎస్‌పీల సైంటిస్టు ఆర్.శ్రీహరి లకు విద్యార్థులకు వివరించారు. ఏ ప్రాజెక్టు ఎలా పనిచేస్తుంది అనే విషయాలను వారికి విద్యార్థులు వివరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎస్పీ గౌతమి శాలి మాట్లాడుతూ కష్టపడి ఇష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చన్నారు. ముఖ్యంగా మీకు ఏ సబ్జెక్టో అయితే ఇంట్రస్టు ఉందో దానినే ఎంచుకొని మంచి చదవాలన్నారు. అలాగే కేవలం మార్కుల కోసమే కాకుండా సబ్జెక్టుపైన కూడా పూర్తి అవగాహన కలిగిఉండాలి గౌతమి శాలి అన్నారు. అనంతరం పలువురు విద్యార్థులు అడిగిన వివిధ ప్రశ్నలకు ఎస్పీ గౌతమి శాలి సమాధానాలు ఇచ్చారు. సైంటిస్టు ఆర్.శ్రీహరి మాట్లాడుతూ ఇంజినీరింగ్ పూర్తయిన తరువాత మంచి ఉద్యోగం పొంది దేశాభివృద్ధికి, సమాజానికి ఉపయోగపడే విధంగా పనిచేయాలని కోరారు. డ్రెట్ కళాశాల చైర్మన్ డాడి రత్నాకర్ మాట్లాడుతూ ముందుగా అందరికీ ఇంజినీర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఈ వేడుకల్లో నూతనంగా అనకాపల్లి జిల్లా ఏర్పడిన తరువాత జిల్లా ఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన గౌతమి శాలి ముఖ్యఅతిథిగా పాల్గొనడం ఎంతో ఆనందదాయకమన్నారు. అలాగే నూతన జిల్లాకు తొలి ఎస్పీగా నియమించబడిన గౌతమి శాలి పేరు చరిత్రలో నిలిచిపోతుందని రత్నాకర్ పేర్కొన్నారు. అనంతరం ఇంజినీరింగ్ విద్యలో ప్రతిభ కనబరిచి డ్రెట్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులను ఎస్పీ గౌతమి శాలి చేతులమీదుగా సిల్వర్ మెడల్స్ వేసి సర్టిఫికేట్స్ అందజేసి అభినందించారు. ముందుగా ఎస్పీ గౌతమి శాలి, (మిగతా 2లో)

భారత్ అభివృద్ధి చెందిన దేశం కావాలి

విజయవాడ, (పిఐబి): భారత్ అభివృద్ధి చెందిన దేశం కావాలని డాక్టర్ బీయార్ అంబేద్కర్ మాజీ ఉప కులపతి కున రాంజీ పేర్కొన్నారు. దేశాభి స్వాతంత్రం లభించి దెబ్బై అయిదేళ్ళు అయిందని, అనేక రంగాలలో అభివృద్ధి జరిగిందని ఆయన గుర్తు చేశారు. అయితే భారత్ ఇక అభివృద్ధి చెందిన దేశంగా చూడాలని, దానికోసం దీర్ఘకాలిక ప్రణాళిక అవసరమని అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా విశాఖ ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగం ఏడాది పాటు నిర్వహించిన క్విజ్ పోటీలకు సంబంధించి ముగింపు సమావేశం గురువారం విశాఖ ఆకాశవాణి కేంద్రం సెమినార్ హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాంజీ మాట్లాడుతూ భారత దేశానికి యువత అతి పెద్ద మానవ వనరు అని వారిని దేశాభివృద్ధి కోసం వినియోగించుకోవాలని సూచించారు. భారతీయ ఇతిహాసాలు, చరిత్ర పట్ల యువత అవగాహన కలిగి ఉండాలని కోరారు. అలాగే సమాజాన్ని అర్థం చేసుకుని దానికి తగినట్లుగా వైతన్యం చేసేలా ప్రసార కార్యక్రమాలు ఉండాలని రాం జీ సూచించారు. గౌరవ అతిథిగా హాజరైన విశాఖపట్టం స్టేల్ ప్లాంట్ సీఫ్ జనరల్ మేనేజర్ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ ఆర్ పీ శర్మ మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్రం ఎందరో త్యాగధనుల వల్ల వచ్చిందని అన్నారు. వారి గురించి ఈ తరానికి తెలియచేసేందుకు ఆకాశవాణి విశాఖపట్టం ప్రాంతీయ వార్తా విభాగం చేపట్టిన క్విజ్ కార్యక్రమంలో తాము భాగస్వాములు కావడం ఆనందకరమని అన్నారు. క్విజ్ ప్రశ్నలను గెలిచిన వారు జీవితంలో ఎదురయ్యే సవాళ్లకు కూడా ధీటైన జవాబు ఇచ్చేలా తమను తాము తీర్చిదిద్దుకోవాలని సూచించారు. జాతీయ స్థాయిలో పేరొన్న ఉక్కు రంగంలో అగ్ర గామి సంస్థ అయిన విశాఖ ఉక్కు కర్మాగారం ఆల్ ఇండియా రేడియో (ఆకాశవాణి) వారు ఆజాదీ కా అమ్రిత్ మహోత్సవ్ సందర్భంగా ఘనంగా నిర్వహించిన క్విజ్ పోటీలకు ఆర్థిక సహాయం ఇవ్వడం గొప్ప విషయమని విశాఖ ఉక్కుపరిశ్రమ శ్రీ రాంజీ విశాఖ ఉక్కు కర్మాగార యాజమాన్యానికి , చక్కగా సమన్వయపరిచినందుకు విశాఖ ఉక్కు కర్మాగార జనరల్ మేనేజర్ (కార్పొరేట్ కమ్యూనికేషన్స్) ఇంచార్జి ఆర్ పి శర్మ ను ప్రత్యేకంగా ప్రశంసించారు.

ఆజాది కా అమ్రిత్ మహోత్సవ్ సందర్భంగా క్విజ్ పోటీలు నిర్వహించడానికి వెంటనే ముందుకు వచ్చి సహాయం అందించిన విశాఖ ఉక్కు కర్మాగారానికి ఆల్ ఇండియా రేడియో ఉన్నతాధికారులు ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆర్ పి శర్మ మాట్లాడుతూ ఆల్ ఇండియా రేడియో (ఆకాశవాణి) వారు చేపట్టినటువంటి గొప్ప, వినూత్న, దేశభక్తి కి సంబంధించిన కార్యక్రమాలకు విశాఖ ఉక్కు, కర్మాగారం తనవంతు చేయూతనివ్వడం (మిగతా 2లో)

శత శాతం తెలుగు అమలు చేయాలి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): శత శాతం తెలుగు అమలు చేయాలని, అమ్మ భాషను గౌరవించాలని రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అన్నారు. అందరూ తెలుగు భాషతో మమేకం కావాలని ఆయన కోరారు. అధికార భాషా సంఘం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలుగు భాష అమలును గురు వారం సమీక్షించింది. సంఘం అధ్యక్షులు లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ మాతృ భూమి, మాతృ భాష, అమ్మ పవిత్రమైన పదాలు అన్నారు. వివిధ కార్యాలయాలలో ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగు కాకుండా ఇతర భాషలలో రాయాల్సిన అవసరం లేదని ఆయన చెప్పారు. తెలుగుకు ప్రాచీన భాషా హోదా డా.వైఎస్.ఆర్ హయాంలో వచ్చిందని ఆయన తెలిపారు. ఏదైనా సంస్థ యజమాని తన సంస్థ పేరును తెలిపే నామ ఫలకాన్ని తెలుగులో ప్రదర్శించక పోతే ఆ యజమానికి రూ.50 వేల వరకు జరిమానాకు శిక్షార్హుడన్నారు. యజమాని రెండు సార్లు అదే నేరానికి పాల్పడితే జరిమానాతో పాటు మూడు నెలలకు మించకుండా జైలు శిక్ష విధించవచ్చని ఆయన చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా శంకుస్థాపన లేదా ప్రారంభోత్సవ సమయాలలో బాధ్యులైన ప్రభుత్వ శాఖాధిపతి లేదా సంస్థాధిపతి తెలుగులో శిలాఫలకాల తయారు చేయాలని, విఫలమైతే రూ.10 వేల వరకు జరిమానా విధించవచ్చని ఆయన వివరించారు. ఇతర శాఖతో గాని, ప్రజలతో గాని తెలుగులో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపని శాఖాధిపతి లేదా సంస్థాధిపతికి రూ.5 వేల వరకు జరిమానా విధించవచ్చని ఆయన చెప్పారు. అధికార భాషగా తెలుగు అమలును సమీక్షించని శాఖాధిపతికి రూ.5 వేల వరకు జరిమానా విధించవచ్చని ఆయన చెప్పారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి ప్రజలతో జరిపే కార్యకలాపాలలో తెలుగు భాషను ఉపయోగించక పోతే రూ.10 వేల వరకు జరిమానా విధించవచ్చని, తెలుగును పాఠ్యాంశంగా గాని, బోధనా మాధ్యమంగా గాని అమలు చేయని ఏదైనా విద్యా సంస్థాధిపతికి రూ.50 వేలు లేదా 6 నెలలకు మించకుండా జైలు శిక్షను విధించవచ్చని ఆయన చెప్పారు. చట్టాన్ని అమలు చేయడంలో విశేషమైన అధికారాలు భాషా సంఘంకు ఉందని ఆయన తెలిపారు. ఉత్తర్వులు ఆరు నెలల్లో అమలు చేయాలని ఆయన సూచించారు. అధికార భాషను ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి అధికారులు ఉత్తమ మార్గమని ఆయన అన్నారు. తమ స్థాయిలో మాతృ భాష అమలులో కృషి చేసి (మిగతా 2లో)

లక్ష్యం దిశగా నిబద్ధతతో పనిచేయండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): లక్ష్యం దిశగా నిబద్ధతతో పనిచేయాలని ఏయూ పీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సూచించారు. గురువారం ఏయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ఇంజనీర్స్ డే ని పురస్కరించుకుని నిర్వహించిన విద్యార్థుల సాంకేతిక సదస్సు ఎక్సెస్ 22ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ అచార్యులు నిర్వహించే ప్రాజెక్టుల్లో విద్యార్థులను భాగం చేయాలన్నారు. తద్వారా వారికి ప్రత్యక్ష జ్ఞానం పొందే అవకాశం కలుగుతుందన్నారు. త్వరలో అన్ని విభాగాల విద్యార్థులకు కంప్యూటర్ సైన్స్ కోర్సులను భాగం చేస్తామన్నారు. ఇతరులను ప్రభావితం చేసేస్థాయికి యువతరం ఎదగాలన్నారు. భవిష్యత్ తరాలు గుర్తించుకునే స్థాయికి ఎదిగిన మోక్షగుండం విశ్వేస్వరయ్య వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విజయాన్ని తమ డీఎన్ఏగా మార్చుకోవాలన్నారు. భవన నిర్మాణాలు, రహదారుల నిర్మాణాన్ని ప్రత్యక్షంగా పరిశీలించాలన్నారు.

రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ మంచి లక్షణాలను అలవరుచుకోవాలన్నారు. అవకాశాల వేదికగా భారత్ నిలుస్తోందన్నారు. పర్యావరణ సంబంధ అంశాలపై పనిచేయాలన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రత్యక్షజ్ఞానం ఎంతో అవసరమన్నారు. మీ ఆకాంక్షలను సాకారం (మిగతా 2లో)

సీఐగా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన లూథర్‌బాబును సన్మానించిన అగ్నికుల క్షత్రియ సంఘ నాయకులు

గాజువాక, (విశాఖ సమాచారమ్): మల్కాపురం శాంతి భద్రత విభాగ సిఐ గా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన లూథర్ బాబును జిల్లా వైకాపా నాయకులు పారిశ్రామిక ప్రాంత సంఘ సేవకులు పెద్దిరెడ్ల నానాజి అధ్యర్యంలో శ్రీహరిపురం అగ్నికుల క్షత్రియ సంఘ నాయకులు(వైకాపా నాయకులు) మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చాలు ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఆయన కలిసిన వారిలో అగ్నికుల క్షత్రియ సంఘం నాయకులు మాతా రాజు, వంగ శ్రీను ముదురు శంకర్ సెంటారావు రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇ-క్రాఫ్ నమోదు చేసుకోండి

పాడేరు, (విశాఖ సమాచారమ్): జిల్లాలోని రైతులందరూ వారి పంటలను ఇ-క్రాఫ్ నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని సంయుక్త కలెక్టర్ కె. శివ శ్రీనివాసు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25 వ తేదీ వరకు నమోదుకు అవకాశం ఉన్నందున రైతులు వెంటనే నమోదు చేసుకోవాలన్నారు. ఇ- క్రాఫ్ నమోదు వల్ల అనేక ఉపయోగాలున్నాయని, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇ- క్రాఫ్ నమోదుతో ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే నష్టానికి నష్ట పరిహారం, వై .ఎస్ .ఆర్ ఉచిత పంటల భీమ, సున్నావడ్డీ పంట రుణాలు, వ్యవసాయ పంట రుణాలు మంజూరు మొదలగు అవకాశాలు లభిస్తాయని తద్వారా రైతుకు భరోసా కలుగుతుందని జేసీ వివరించారు. అదేవిధంగా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర పొందవచ్చని, రైతు భరోసా లబ్ధి పొందడానికి కూడా ఇ- క్రాఫ్ నమోదు ఉపయోగ పడుతుందన్నారు.

జిల్లాలో 2,94,392 ఎకరాల సాదారణ విస్తీర్ణం ఉండగా ఇప్పటి వరకు 1,71,015 ఎకరాల పంటను ఇ- క్రాఫ్ కింద నమోదు చేయటం జరిగిందన్నారు. గ్రామ సచివలయాలలో వ్యవసాయ సహాయకులు ఇ- క్రాఫ్ నమోదు చేయటానికి సిద్ధంగా ఉన్నారని, మిగిలిన రైతులు వారి వారి గ్రామాలలోని వ్యవసాయ సహాయకులను సంప్రదించి ఈ నెల 25 వ తేదీ లోగా ఇ క్రాఫ్ నమోదు చేయించుకొని లబ్ధి పొందాలని జేసి రైతులను కోరారు.

అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం పి.ఎమ్. కిసాన్ 12 వ విడత కింద రైతుల ఖాతాలలో రెండు వేల రూపాయలు జమచేయుటకు, రైతులు ఈ కే వై సి నమోదు చేయించుకోవాలని జేసి తెలిపారు. ఈకేవైసి నమోదుకు ఈ నెల 18వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని రైతులు గమనించి త్వరితగతిన ఈకేవైసి నమోదుచేయించాలని కోరారు. పీఎం కిసాన్ కు అర్హత పొందిన రైతుల వివరాలు ప్రతీ మండల వ్యవసాయ అధికారి వద్ద ఉన్నందున రైతులు వ్యవసాయ అధికారిని సంప్రదించి వారి పేరు పరిశీలించుకోవాలని, పేరు లేని పక్షంలో CSC కేంద్రం / డిజిటల్ అసిస్టెంట్స్/గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద ఈకేవైసి నమోదు చేయించు కోవాలని జేసి వివరించారు.

పంచాంగం

శుక్రవారం 16-9-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్ష ఋతువు
భాద్రపద మాసం

తిథి : బ. షష్టి మ. 12.32
నక్షత్రం : కృత్తిక ఉ. 09.57
వర్జ్యం : రా. 03.33 ల 05.18 వ

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607

కేంద్ర కాఫీ బోర్డ్ సభ్యులుగా కురసా, జైతి ప్రభాకర్ నియామకం పట్ల హర్షం

పాడేరు చింతపల్లి (విశాఖ సమాచారమ్): కేంద్ర కాఫీ బోర్డు సభ్యులుగా పాడేరు నియోజకవర్గం నుండి ఇద్దరికీ అవకాశం కల్పించడం హరనినయమని భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడుళ్ళ శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు గొర్లి సోమేశ్వరరావు, ఆ పార్టీ నాయకుడు సింగంపల్లి రమణ అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ మన్య ప్రాంతంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన కాఫీ కి సంబంధించి కేంద్ర కాఫీ బోర్డులో సభ్యులుగా కురసా ఉమామహేశ్వరరావు, అదే కాఫీ బోర్డులో వాణిజ్య విభాగం సభ్యునిగా జైతి ప్రభాకర్ లకు చోటు కల్పించడం హర్షనీయమని అన్నారు.. భారతీయ జనతా పార్టీ ని పాడేరు నియోజకవర్గంలో బలోపేతం చేసేందుకు కురసా ఉమామహేశ్వరరావు, అదేవిధంగా చింతపల్లి మండల అధ్యక్షునిగా జైతి ప్రభాకర్ లు చేసిన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం కేంద్ర కాఫీ బోర్డు సభ్యులుగా వీరి ఇరువురికి స్థానం కల్పించడం పట్ల ఈ ప్రాంతీయులుగా తమకెంతో ఆనందంగా ఉందన్నారు. భారతీయ జనతా పార్టీ కేంద్ర కాఫీ బోర్డ్ సభ్యునిగా ప్రకటించగా వారిలో అరకు ఎంపీ గొడ్డటి మాధవి తో పాటు. పాడేరు నియోజకవర్గానికి సంబంధించి కొత్త పాడేరు గ్రామానికి చెందిన చెందిన కురసా ఉమామహేశ్వర రావు, చింతపల్లి మండలం కిన్నెర్ల గ్రామానికి చెందిన జైతి ప్రభాకర్ లకు కాఫీ బోర్డ సభ్యులుగా ఈ ప్రాంతం నుండి అవకాశం కల్పించడం.తో పాడేరు నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ శ్రేణులలో హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయని,. వీరి నియామకంతో మన్యంలో కాఫీ క్రయ విక్రయాలు, అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షునిగా ప్రభాకర్ హయాంలో మండలంతో పాటు చింతపల్లి, జీకే వీధి ప్రాంతాలలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి ఆహర్నిశలుగా కృషి చేయడం వలన. కాఫీ బోర్డు వాణిజ్య పనుల విభాగం సభ్యుడుగా అయినకు పార్టీ గుర్తింపు లభించిందని, భారతీయ జనతా పార్టీలో పార్టీ కోసం కృషిచేసిన వారికి గుర్తింపు ఉంటుందన్న విషయం పీఠి నియామకాలతో రుజువైందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

కైలాసగిరిపై లెడ్ నియాన్ వెలుగులతో శంఖు చక్ర నామాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ కైలాసగిరి కొండపై గత కొన్ని రోజులుగా పలు సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన శంఖు చక్ర నామాలను పీఎంఆర్‌డీఏ చైర్పర్సన్ శ్రీమతి అక్కరమాని విజయనిర్మల గురువారం సాయంత్రం ప్రారంభించారు. నిత్యం విశాఖ నగరవాసులకు ఆధ్యాత్మిక శోభ నిచ్చే శంఖు చక్ర నామాలను ఎల్ఈడీ నియాన్ రోప్ తో పీఎంఆర్‌డీఏ రూ 22 లక్షల నిధుల (తితుదల తిరుపతి దేవస్థానం వారు రూ 10 లక్షల రూపాయలు నిధులను) వ్యయంతో తిరిగి ప్రారంభించడం ఆనందదాయకం అని పీఎంఆర్‌డీఏ చైర్పర్సన్ అక్కరమాని విజయనిర్మల అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతరత్న స్వర్గీయ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ను స్మరిస్తూ ఆయన జన్మదినం సందర్భంగా జరుపుకునే ఇంజనీర్స్ డే నాడు ప్రారంభించడం సంతోషకరమని అన్నారు.

ఈ కార్యక్రమంలో పీఎంఆర్‌డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ మరియు జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున, ఎస్ఈ భవానీశంకర్, ఈఈ రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్
చదవండి చదివించండి
సెల్: 9393949345
8247526179

పంచాయితీ నిధులు దారిమళ్ళించడం రాజ్యాంగ విరుద్ధమే

పాడేరు, (విశాఖ సమాచారమ్): హుకుంపేట మండల కేంద్రంలో మండల సర్వసంచుల 14,15వ ఆర్థిక సంఘం నిధులు పంచాయితి ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేస్తూ దీక్ష నాలుగో రోజుకు చేరింది ఈ దీక్షకు తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ సంపూర్ణ మద్దతు తెలిపారు ఈ సందర్భంగా దీక్ష శిబిరంలో పంచాయితి 14,15వ సంఘం నిధులు పంచాయితీలో జమ చేయాలని సర్పంచుల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి సశించాలి సర్పంచుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసమే పంచాయితి రాజ్ వ్యవస్థ ఏర్పడిందని పంచాయితీల అభివృద్ధి కోసం జనాభా ప్రతి పతికన కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని అనుసరిస్తూ గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయిస్తే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వైసిపి ప్రభుత్వం నిధులను దారి మళ్ళించడం రాజ్యాంగంలో కల్పించిన హక్కులను అతిక్రమించటమే గ్రామాల అభివృద్ధిని విస్మరించటమే నాటి ప్రధాన మంత్రి పి వి నరసింహారావు మొదలు నేటి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వరకు నిధులు కేటాయిస్తునే ఉన్నారు

ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యంత్రి నీలం సంజీవరెడ్డి మొదలు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు దాకా గ్రామ పంచాయితీ నిధులు గ్రామ పంచాయితీలకే కేటాయించారు దురదృష్టకరం ఏమిటంటే నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరవాత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పంచాయితీలకు కేటాయించిన నిధులను పంచాయితి ఖాతా నుండి దారి మళ్ళించడం వైసిపి ప్రభుత్వానికి చెల్లిందని ఇష్టారాజ్య పరిపాలన వేసినప్పుడు ఎంతటి వాడికైనా ప్రజా ఆగ్రహం వెంటాడుతుంటాదని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజల ప్రజా తీర్పులో వైసిపి ప్రభుత్వని ఇంటికి పంపించే రోజులు తొందరలోనే ఉన్నాయని రాష్ట్ర వైసిపి ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు నిధులు ఇవ్వకుండా అభివృద్ధి జరగకుండా అడ్డుకుంటున్నారని ఇది రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని వైసిపి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో గుణపాఠం తప్పదని ఇప్పటికైన చట్ట బద్ధంగా రావ్వే నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు సర్పంచుల నాలుగో రోజు దీక్షకు మద్దతుగా రాష్ట్ర సర్పంచుల ఛాంబర్ ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టి సెల్ ఆర్గనైజర్ సెక్రటరిలు సాగర సుబ్బారావు,అడికిటియ తిరుపతి రావు,టీడీపి సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు మండల పార్టీ అధ్యక్షుడు తులసీరావు,మండల పార్టీ సెక్రెటరీ సూర్యకాంత,దొరెల సర్పంచ్ పాండురంగ స్వామి,స్థానిక ఎంపిటీసీ కొమ్మ రమ,రాష్ట్ర ఎస్టి సెల్ ఉపాధ్యక్షులు పాడి బాలన్న,మాజీ ఎంపీటీసీ పొదోయ్ లక్ష్మయ్య, రాపా మాజీ సర్పంచ్ బొంజాబాబు,బాలురు వైస్ సర్పంచ్ భిమరావు,టీడిపి సీనియర్ నాయకులు జూనప్రకాష్, కర్రి బాబు, సొమెలి లక్ష్మయ్య, హరికృష్ణ,రాంబాబు,కిముడు మహేశ్వరీ, సమరెడ్డి కొండలరావు, సుబ్బారావు,మురళి ఐటిడిపి కో కన్వినర్ శివ సాగర్ ఈ కార్యక్రమంలో సర్పంచులు బాకురు వెంకటరమణ రాజు,రంజిత్ కుమార్,శాంతి కుమారి,సిరగమ్ రమేష్,కంబిడి నరోజ,పాడి అమ్చులమ్మ,తమర్ల సత్యనారాయణ,టీడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

(మొదటి పేజీ తరువాయిలు)

58 ఏళ్లలో చంద్రబాబు ఏ రోజు ఇలా చేయలేదు

అమ్మానేది పెత్తందారీ మనస్తత్వం. చిట్‌ఫండ్ వ్యాపారమైనా మా వాళ్లే వ్యాపారం చేయాలనేది పెత్తందారీల మనస్తత్వం. మా వాడైతే ఆర్థిక నిబంధనలు ఉల్లంఘించి చిట్‌ఫండ్ వ్యాపారం చేయొచ్చునేది వారి మనస్తత్వం. మా నారాయణ, మా చైతన్య ఉండానేది పెత్తందారీల మనస్తత్వం. ప్రతిపక్ష పార్టీలో కూడా నా మనుషులే ఉండాలనేది పెత్తందారీల మనస్తత్వం. వీళ్లంతా ఈ మధ్య ఒకటే రాజధాని అమరావతి అని డిజైన్ చేశారు.

ప్రతి ప్రాంతం అభివృద్ధే నా ఆకాంక్ష

అమరావతిపై నాకు ఎలాంటి కోపం లేదు.. ఎందుకు కోపం ఉండాలి. ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందాలన్నదే నా ఆకాంక్ష. అమరావతి అటు గుంటూరుకు, ఇటు విజయవాడకు దూరంగా ఉంది. ఆ ప్రాంతంలో కనీస పనతి సౌకర్యాలు లేవు. ఎకరాకు రూ.2కోట్ల చొప్పున భర్చుపుతుందని బాబే చెప్పారు. అమరావతిలో కేవలం 8కి.మీ పరిధిలో 53వేల ఎకరాల్లో కనీస మౌలిక సదుపాయాలకు లక్ష 10వేల కోట్లు అవుతుందని చంద్రబాబే చెప్పారు.

రాజధాని నిర్మాణానికి 4 నుంచి 5 లక్షల కోట్లు కావాలని చంద్రబాబే అన్నారు. బాబు హయాంలో ఏడాదికి వెయ్యి కోట్లు కూడా ఖర్చు పెట్టలేదు. రాజధాని కోసం అంతకంటే ఎక్కువ నిధులు ఖర్చు పెట్టలేకపోయారు. రూ.5వేల కోట్లు పెట్టి ఇంకా లక్ష 5వేల కోట్లు ఖర్చు పెట్టాలంటే.. వందేళ్లకు రెండు, మూడింతల రెట్టింపు అవుతుంది. అమరావతి రాజధానిని ఎక్కడికి తరలించడంలేదు. విశాఖ, కర్నూలులో కూడా రాజధానులు పెడతామని చెప్పాం.

ఫ్లైఓవర్‌లు కూడా పూర్తి చేయలేకపోయారు

అమరావతిలో బినామీ భూముల ధరలు పెరిగేందుకు విజయవాడ, మంగళగిరి అభివృద్ధిని అడ్డుకున్నారు. చంద్రబాబు కనకదుర్గ ఫ్లైఓవర్‌ను కూడా పూర్తి చేయలేకపోయారు. మేం వచ్చాక రెండు ఫ్లైఓవర్‌లు పూర్తి చేశాం. బెజ్వడ అధికారంలో ఉండి కృష్ణలంక రిటైనింగ్ వాల్ నిర్మించలేకపోయారు. మేం వచ్చాక రిటైనింగ్ వాల్ నిర్మించలేకపోయారు. మేం వచ్చాక రిటైనింగ్ వాల్ నిర్మించలేకపోయారు. కరకట్టపై ఆక్రమ నివాసంలో ఉండి దాన్ని విస్తరించలేకపోయారు.

టీడీపీ నేతల చేతుల్లోనే అమరావతి భూములు: బుగ్గన

బుగ్గన తెలిపారు. అమరావతి ప్రాంతంలో పయ్యావుల కేశవ్, పరిటాల శ్రీరామ్, ధూళిపాళ్ల నరేంద్ర, కంభంపాటి వంటి నేతలు భారీగా భూములు కొన్నారని, హెరిటేజ్ పుస్తు కూడా ఇందులో ఉందని బుగ్గన ఆరోపించారు. అమరావతిలో వేల ఎకరాల భూములు కొందరి చేతుల్లోనే ఉన్నాయన్నారు.

టీడీపీ అండేనే టెంపరరీ డెవలప్ మెంట్ పార్టీ అని, అమరావతిలో చేపట్టినవి కూడా తాత్కాలిక నిర్మాణాలేనని బుగ్గన అన్నారు. అమరావతిలో టీడీపీ నేతలు దళితుల్ని బెదిరించి వారి అసైన్డ్ భూములు లాక్కొన్నారని బుగ్గన ఆరోపించారు. అమరావతిలో ఇన్సైడర్ ట్రేడింగ్ లో భాగంగా రాజధాని రాకముందే అక్కడ టీడీపీ నేతలు ముందస్తు సమాచారంతో భూములు కొన్నారని బుగ్గన తెలిపారు.

అందుకే తాము అభివృద్ధి వికేంద్రీకరణ కోసం ప్రయత్నిస్తున్నట్లు బుగ్గన తెలిపారు. గతంలో రియల్ ఎస్టేట్ కోసం టీడీపీ రాష్ట్ర ప్రయోజనాల్ని తాకట్టు పెట్టిందని, దీంతో తాము మూడు రాజధానుల ఏర్పాటు ద్వారా అప్పటి తప్పిదాల్ని సరిచేస్తున్నట్లు బుగ్గన వెల్లడించారు.

రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై హత్యాయత్నం!

పలువురిని అరెస్ట్ చేశారు. అలాగే పుతిన్ సెక్యూరిటీ సర్వీస్‌కు చెందిన అధికారులను అరెస్ట్ చేయడంతోపాటు బాడీగార్డ్ సర్వీస్ హెడ్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులను అదుపులోకి తీసుకున్నారు.

ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్యకు దిగిన తర్వాత కొన్ని వర్గాల నుంచి ఆయనకు వ్యతిరేకత వ్యక్తమవుతోంది. వాళే దాడికి దిగివుంటారని అంతర్జాతీయ మీడియా పేర్కొంది. ఇదే కాకుండా కొద్ది నెలల క్రితం కూడా పుతిన్‌పై హత్యాయత్నం జరిగినట్లు ఉక్రెయిన్ వెల్లడించింది. కాకసస్ పర్వతనలో ఉన్న సమయంలో ఆక్కడి ప్రతినిధులు పుతిన్‌పై దాడి చేశారని ఉక్రెయిన్ రక్షణశాఖ వర్గాలు తెలిపాయి. అయితే ఈ విషయాన్ని రష్యా రహస్యంగా ఉంచింది. తనపై హత్యాయత్నాలను 2017లో పుతిన్ స్వయంగా ప్రకటించారు.

ధర్మారెడ్డికి ఏపీ హైకోర్టులో ఊరట

పిటిషనర్‌దారు సవీన్ కుమార్‌రెడ్డి కోర్టులో దావా వేశారు. ప్రభుత్వ ఉత్తర్వులను నిలుపుదేసి ఆ హోదాకు సమానమైన అర్హతలున్న వ్యక్తిని నియమించేలా ఆదేశాలివ్వాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌పై విచారించిన ఏపీ హైకోర్టు టీటీడీ ఈఓగా నియమించేందుకు కావాల్సిన అర్హతలన్నీ ధర్మారెడ్డికి ఉన్నాయని, ఆయనను ఈఓగా నియమించడంలో ఎలాంటి తప్పిదం జరుగలేదని స్పష్టం చేసింది. దీంతో ఈఓగా ఆయన నియామకానికి ఇప్పటివరకు ఉన్న అడ్డంకులు అన్నీ తొలిగిపోయాయి.

విద్యార్థులు దేశం గర్వించదగ్గ ఇంజనీర్లుగా ఎదగాలి

సైంటిస్ట్ శ్రీహరి, డ్యూట్ కళాశాల చెర్మన్ దాడి రత్నాకర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. జ్యోతి ప్రజ్వళనచేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భముగా కళాశాల ప్రాంగణం లో సైంటిస్టు శ్రీహరి భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహాన్ని అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.చల్లా నర్సింహం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వైకుంఠ రావు, సివిల్ హెచ్వోడీ ఈ ఆర్.ఎన్.రాము, సుబ్రహ్మణ్యం, విభాగాదిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భారత్ అభివృద్ధి చెందిన దేశం కావాలి

ఆనందించ దగ్గ విషయమని పేర్కొన్నారు. ఆకాశవాణి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సి సుబ్బారావు మాట్లాడుతూ ఆకాశవాణి వార్తలు అందే నిక్కచితనానికి నిదర్శనం అని చెప్పారు. ఎన్ని జనరంజకమైన కార్యక్రమాలతో శ్రోతలను ఎల్లపుడూ ఆకట్టుకుంటున్నామని చెప్పారు. ఆకాశవాణి ఇంజనీరింగ్ విభాగం డైరెక్టర్ రత్నప్రసాద్ మాట్లాడుతూ ఈ రోజున ఎన్ని వార్తా సంస్థలు ఉన్నా కూడా ఆకాశవాణికే గుర్తింపు ఉందని, నిజాయతీతో కూడిన వార్తలు ప్రసారాలే సంస్థ ప్రతిష్టను నిలబెడుతున్నాయని చెప్పారు ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగం విశాఖపట్నం విజయవాడల అధిపతి డాక్టర్ జి కొండలరావు మాట్లాడుతూ ఏడాది పాటు ఆజాదీ కా అమృతోత్సవ్ కార్యక్రమంలో భాగంగా విశాఖ నుంచి ప్రసారం చేసిన వందేభారతం కధనాలు ఎందరో స్వాతంత్ర వీరుల జీవితాలను మరోసారి జనులకు తెలియచేశాయని అన్నారు. ఒక అల్లూరి, ఒక ఉయ్యాలవాడ, ఒక గౌతు లచ్చన్నల గురించి ఈ తరానికి చెప్పడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. అలాగే నాటి స్వాతంత్ర సమరంలో పాలుపంచుకున్న ప్రాంతాలు, ముఖ్య స్థలాల గురించి కూడా ప్రసారం చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్విజ్ పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విజేతలు బహుమతులు అందుకున్నారు.

శత శాతం తెలుగు అమలు చేయాలి

చరిత్రలో నిలవాలని ఆయన సూచించారు. తెలుగును ఆదరించిన రాజులు చరిత్రలో నిలిచారని ఆయన చెప్పారు. తెలుగు అధికార భాషను అమలులో విప్లవాత్మకమైన చర్యలను ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. అన్ని దుకాణాల్లో నామ ఫలకాలు తెలుగులో ఉండే విధంగా కార్మిక శాఖ, జి.ఎన్.టి శాఖలు కృషి చేయాలని ఆయన ఆదేశించారు. నెల రోజుల్లో అమలు జరగాలని ఆయన చెప్పారు. ఉత్తరాంధ్ర ఉత్తమ ఆంధ్ర అని గురజాడ, గిడుగు రామమూర్తి ఉత్తరాంధ్ర ప్రాంత వారని ఆయన గర్వపు చెప్పే అధికార భాషను అమలులో ప్రతి ఒక్కరూ నమస్తి కృషి చేయాలని కోరారు.

ఈ సమావేశంలో జిల్లా వెవిన్యూ అధికారి ఇ. వెంకట రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, జిల్లా పశు సంవర్ధక అధికారి ఏ. ఈశ్వర రావు, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టి బాబు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె.విజయ గౌరి, జిల్లా మలేరియా అధికారి కె. సైడి రాజు, జిల్లా రవాణా అధికారి ఎం.శశి కుమార్, జిల్లా ప్రధాన అగ్ని మాపక అధికారి కె. శ్రీను బాబు, జిల్లా ప్రజా రవాణా అధికారి టి.వి.ఎస్.సుధాకర్, జిల్లా సహకార అధికారి సన్యాసి నాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, కళాశాలల నోడల్ అధికారి డా.చిరంజీవి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎం.డి.గయాజుద్దీన్, జిల్లా ప్రణాళిక అధికారి వీరాజు, జిల్లా మత్స్య శాఖ అధికారి వి.తిరుపతయ్య, జిల్లా ఔషద నియంత్రణ అధికారి ఏ.లావణ్య, రెడ్ క్రాస్ చైర్మన్ శ్రీరామమూర్తి, అధికార భాషా సంఘం కార్యదర్శి రామ గోపాల్, ప్రజెక్టు అధికారి డా. సి.సత్యలత, డా.వి. సరోజిని తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం దిశగా నిబద్ధతతో పనిచేయండి

చేసుకునే విధంగా కృషిచేయాలన్నారు.

సదస్సు కన్వినర్ ఇ.శివ పార్వతి, విభాగాధిపతి ఆచార్య సి.ఎన్.ఎ సత్యనారాయణ రెడ్డి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంజనీర్స్ కార్యాలయంలో... ఏయూ ఇంజనీర్స్

కార్యాలయంలో ఇంజనీర్స్ డేని పురస్కరించుకుని మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సుమతి, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, వీఫ్ ఇంజనీర్ ఆర్.శంకర రావు, ఇంజనీర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

శుక్రవారం 16-9-2022

సోమరితనం మనిషిని చెడ్డవ్యక్తిగా మారుస్తుంది

ఒక బిచ్చగాడు పొద్దున్నే రోడ్డు పైన కూర్చుని భగవంతుడిని పెద్ద పెద్ద కేకలు పెడుతూ తిడుతున్నాడు.

ఆ దారినే ఆ దేశపు రాజుగారు గుఱ్ఱం మీద వెళుతు ఈ కేకలన్నీ విన్నాడు..

" ఏమైంది నీకు ! ఇంత పొద్దున్నే భగవంతుడిని తిడుతున్నావు ! అన్నాడు.

" మీకెమిటి ! మహారాజులు ! మిమ్మల్ని భగవంతుడు ఒక రాజు గారి కుమారుడిగా పుట్టించాడు ! మీరు చక్కగా మహారాజు అయిపోయారు....

నా ఖర్మ ఇలా ఉంది..ఒక రూపాయి కూడా లేని దరిద్రుడిగా పుట్టించాడు.. చూడండి..

దేవుడికి ఎంత పక్షపాతమో! అన్నాడు..

మహారాజు చిరునవ్వు నవ్వాడు, " అయితే భగవంతుడు నీకేమి ఇవ్వలేదు !!

చిల్లిగవ్వ కూడా ఇవ్వ లేదు అంతేగా ! "" అన్నాడు.

" నిజం చెప్పారు మా రాజా ! " అన్నాడు బిచ్చగాడు.

" సరే అయితే ! నీకు పది వేల వరహాలు ఇస్తాను .

నీ అరచేయి కోసి ఇస్తావా ! అన్నాడు రాజుగారు.

" భలేవారే ! అర చేయి లేక పోతే ఎలా ! " అన్నాడు ఆ బిచ్చగాడు.

" సరే ! నీ కుడి కాలు మోకాలి వరకు కోసుకుంటాను... ఒక లక్ష వరహాలు ఇస్తాను..ఇస్తావా ! " అన్నాడు రాజుగారు.

" ఎంత మాట ! ఆ గాయం మానడానికి ఎంత కాలం పడుతుందో ఏమిటో ! ఇవ్వను ! "అన్నాడు బిచ్చగాడు.

" అన్నింటినీ కాదంటున్నావు.....

ఆఖరిగా అడుగుతున్నా..... పది లక్ష ల వరహాలు ఇస్తాను... నీ నాలుక కోసి ఇస్తావా! అన్నాడు రాజుగారు.

" అమ్మో! మీరు నా జీవితాన్ని ఆడిగేస్తున్నారు.

ఇవి లేకపోతే నేను ఎలా జీవించను ?? అన్నాడు బిచ్చగాడు.

" ఓహో ! అయితే నువ్వు పేదవాడివి కాదన్నమాట !!

నీ దగ్గర పదివేల కన్నా విలువైన అరచేయి,

లక్ష రూపాయిల కన్నా విలువైన కాళ్ళు,

పది లక్షల కన్నా విలువైన నాలుక .....

ఇంకా ఎంతో విలువైన శరీర అవయవాలు

ఉన్నాయి కదా .....??

మరి ఇంత విలువైన శరీరాన్ని నీకు ఉచితంగా ఇచ్చిన భగవంతుడికి పొద్దున్నే నమస్కారం పెట్టకుండా నిందిస్తావా !!

ఈ శరీరాన్ని ఉపయోగించి లోకానికి సేవ చేసి పొట్ట పోసుకో ! అందరూ అదే చేస్తున్నారు...ఫో ఇక్కడనుండి.! అన్నాడు రాజుగారు.

సోమరితనం మనిషిని మరింత నాశనం చేస్తుంది.

ఎదుటి వారిని చూసి ఏడవడం కాదు.

ఆ విధంగా పైకి ఎదగడానికి కష్ట పడి పని చేయాలి. అటువంటి ఆలోచన మనసులో బలంగా ఉండాలి.

మంచి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి.

అంతే తప్ప కస్టపడడానికి సిగ్గు పడితే జీవితం నాశనం అవుతుంది.

సోమరితనం మనిషిని మరింత చెడ్డ వ్యక్తిగా మారుస్తుంది... జీవితంలో గొప్ప వ్యక్తి గా ఎదగడానికి కృషి చేయాలి.

ఇందుకూరి సుధాకర్‌పై కఠినచర్యలు తీసుకోవాలని ధర్నా

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్మార్ట్ యోజన వెల్ఫేర్ సొసైటీ పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేసిన ఇందుపూడి సుధాకర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ కేసును సిబిఐ కి అప్పజెప్పి బాధితులకు న్యాయం చేయాలని AISF-AIYF ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేయడం జరిగింది.

ఈ సందర్భంగా AISF జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఫణీంద్ర కుమార్, AIYF జిల్లా కన్వీనర్ రాంబాబు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో కానీ దేశంలో కానీ చూసుకుంటే నిరుద్యోగ సమస్య విలయ తాండవం చేస్తుంది.ఇటువంటి పరిస్థితుల్లో నిరుద్యోగ యువత యొక్క ఆశలు, ఆకాంక్షలు ఆసరాగా తీసుకొని ఇటువంటి ఇందుపూడి సుధాకర్ అనే వ్యక్తి స్మార్ట్ యోజన వెల్ఫేర్ సొసైటీ పేరుతో నిరుద్యోగుల దగ్గర డబ్బులు దోచుకొని నకిలీ నియామక పత్రాలు ఇచ్చి మోసం చేశాడు. ఈ విధంగా నిరుద్యోగ యువతను దగ్గరనుంచి 300 కోట్ల రూపాయలు వసూలు చేసి మోసం చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని AISF-AIYFగా ప్రశ్నిస్తున్నాం.

AISF రాష్ట్ర నాయకులు నాసర్జీ, నాగభూషణం మాట్లాడుతూ ఈ స్కామ్ లో రాష్ట్రంలో అధికార పక్ష నేతలు, బిజెపి నేతలు సహకారం ఉండటంతోనే ఇందుపుడి సుధాకర్ అనే వ్యక్తి గత మూడు సంవత్సరాల నుంచి ఈ విధంగా యువతని మోసం చేస్తున్నాడు. ఇప్పటికైనా నిరుద్యోగ యువతకి న్యాయం చేసే విధంగా ఈ కేసును సిబిఐ కానీ సిటింగ్ జడ్జితో కానీ దర్యాప్తు చేయించి వాళ్లకి న్యాయం చేయాలని ఈ స్కామ్ లో ఉన్న వాళ్లందర్నీపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇటువంటి మోసాలు పునరుత్వం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకి తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగరాజు,జిల్లా సమితి సభ్యులు నాయుడు బాబు,అభి,సత్య, AIYF నాయకులు M.రాజు, R. తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాల లబ్ధిదారులకు న్యాయం చేయాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మాజీ శాసనసభ్యులు, అనకాపల్లి నియోజకవర్గ ఇంచార్జీపీలా గోవింద సత్యనారాయణ పిలుపుమేరకు అనకాపల్లి పట్టణంలో టిడ్కో గృహాల లబ్ధిదారులతో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు మల్ల సురేంద్ర ,బొడ్డేడ జోగి నాయుడు, పోలవరపు త్రినాధ ఆధ్వర్యంలోస్థానిక జీవీఎంసీ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. జీవీఎంసీ అధికారులు లబ్ధిదారులను సింగిల్ బెడ్ రూమ్ ఇళ్లను తీసుకోవాలని భయపేడుతున్నారన్నారు. అనకాపల్లి పట్టణంలో పేద ప్రజలు మంత్రి గుడివాడ అమర్నాధ్ కు కనిపించడం లేదని, అందుకే ఇక్కడి పేదల ఇళ్లను విశాఖపట్నం వారికి ఇస్తున్నారని అన్నారు.గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పట్టణంలో పేదల కోసం 2520 టిడ్కో గృహాలను నిర్మించి అర్హులైన పేదలందరికి కేటాయించారని, కానీ ప్రస్తుత వైకాపా ప్రభుత్వం అసలైన రద్దుదారులకు టిడ్కో గృహాలు ఇవ్వకుండా వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు.వెంటనే టిడ్కో గృహాలను అర్హులైన లబ్ధిదారులందరికి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ సి సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్, పార్టీ నాయకులు ఆకుల నానాజీ, కాండ్రేగుల రాజు, వేగి కృష్ణా, బుద్ధ భువనేశ్వరరావు, బొడ్డేడ శ్రీనివాసరావు, సందిన చినబాబు, కొణతాల శ్రీనివాసరావు, కొణతాల నూకి నాయుడు,దూలం ప్రసాద్,రాజమండ్రి నారాయణ రావు,పేకెటి రమేష్, టీఎన్ ఎస్ఎఫ్ నాయకుడుపిట్ల రాజు హరీష్, భాను చంద్ర అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

భీమిలి లో బి. జె. పి. ప్రవాస్ యోజన కార్యక్రమం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): దేశ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ మెరుగైన ఫలితాలు సాదించని 144 పార్లమెంటు నియోజక వర్గాలలో పార్టీని బలోపేతం చేసే కార్యక్రమం ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా ఈరోజు భీమిలి విచ్చేసిన భారతీయ జనతా యువ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు ఉప్పిలి వంశీ యాధవ్ గారిని ప్రవాస్ యోజన భీమిలి నియోజకవర్గ ప్రభారి(ఇంచార్జ్) గా పార్టీ నియమించిన సందర్భంగా నియోజకవర్గం కో-ఆర్డినేటర్ కంటుభుక్త రామానాయుడు భీమిలి ముఖ్యనేతలకు పరిచయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాని మన ప్రియతమ ప్రధాని మోదీ గారి జన్మదినం పురస్కరించుకొని ఈ నెల 17వ తేదీ నుంచి గాంధీ జయంతి అయిన అక్టోబర్ 2 వరకు నియోజకవర్గంలో 30 చోట్ల ప్రజాపోరు సభలు(వీధి సమావేశాలు) మరియు ఈ 16 రోజులూ ప్రతీ రోజూ ఒక కార్యక్రమం చేసేలా ప్రణాళికను రూపొందిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకార సెల్ కన్వీనర్ మరియు నియోజకవర్గ ప్రవాస్ యోజన సంయోజక్ వాసుపల్లి శ్రీహరి, భీమిలి అర్బన్, తగరపువలస, మధురవాడ మండల అధ్యక్షులు కంటుభుక్త సునీత, శీరపు రామలక్ష్మి , బండారు అనిల్ కుమార్, మండల ఉపాద్యక్షురాల్లు పోలుబోతు విజయ, పెదగాడ విజయ, మండల కార్యదర్శి శివాజిలు పాల్గొన్నారు.

నూతనంగా ఎంపికైన వాలంటీర్లకు ధ్రువీకరణ పత్రాలను అందజేసిన వైస్ ఎంపీపీ బంధం

పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ మండలం రావాడ పంచాయితీ సచివాలయంలో నూతనంగా ఎంపికైన వాలంటీర్లకు గురువారం వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వర రావు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రావాడ గ్రామ సర్పంచ్ మోటూరు సన్యాసి నాయుడు , పరవాడ మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కోన రామారావు, మాజీ ఎంపీటీసీ కావలి రాజు , వైయస్సార్సీపి గ్రామ కమిటీ అధ్యక్షులు కావలి వాసు, కె.వి అప్పలరాజు , సచివాలయ సిబ్బంది , వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

అదర్శ హిందీ ప్రేమయ మండలి అధ్యక్షుడు చేతులు మీదుగా సత్కార సర్టిఫికెట్ అందుకున్న కోలా బాగ్యేష్

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): దక్షిణ భారత హిందీ ప్రచార సభ చైన్నై వారు నిర్వహించిన హిందీ పరిక్షలైన పరిచయ, ప్రాథమిక,మద్యమ, రాష్ట్ర భాష పరిక్షలు లో భీమిలి వాస్తవ్యుడైన కోలా చంద్రశేఖర్ కుమారుడైన కోలా బాగ్యేష్ ఈ నాలుగు పరిక్షలు లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించడం జరిగింది నిన్న జరిగిన 74 వ జాతీయ హిందీ పక్షోత్సవాలు సందర్భంగా ఆదర్శ హిందీ ప్రేమియ మండలి అధ్యక్షులైన కే.యస్. కృష్ణారావు చేతులు మీదుగా సర్టిఫికెట్ అందజేయడం జరిగింది కోలా బాగ్యేష్ మధురవాడ లో ఉన్న సెంట్ ఫ్రాన్సిస్ స్కూల్ లో ప్రస్తుతం 6వ తరగతి చదువుతున్నారు బాగ్యేష్ చదువుల్లోనే కాకుండా క్రీడల్లో కూడా రాణిస్తూ మంచి క్రమశిక్షణ తో ఉంటారని స్కూల్ యాజమాన్యం కొనియాడారు.

వైవీ సుబ్బారెడ్డిని సత్కరించిన కార్పొరేట్ రోహిణి

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): విశాఖ వైసీపీ పార్టీ కార్యాలయం కు విచ్చేసిన విశాఖ జిల్లా కోఆర్డినేటర్ టిటిడి చైర్మన్ వై .వి సుబ్బారెడ్డి ని 12వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి రామన్ పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఆహ్వానించారు . ఆమెతో పాటు రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సత్తి మందారెడ్డి , ధూళి రఘు తదితరులు పాల్గొన్నారు.

అవంతి కళాశాలలో ఇంజనీర్ల దినోత్సవం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అవంతి కళాశాలలో 15 సెప్టెంబర్ 2022 న సుప్రసిద్ధ ఇంజనీర్ భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య గౌరవార్థం ఆయన పుట్టిన రోజున ఇంజనీర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డాక్టర్ ఓ రామ్మోహన్ రావు , రిటైర్డ్ జనరల్ మేనేజర్, స్టీల్ ప్లాంట్ , విశాఖపట్నం శ్రీ ఆర్ నాగేశ్వర రావు రిటైర్డ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ , నీటిపారుదల శాఖ ఆంధ్ర ప్రదేశ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి మోహన్ రావు , ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ టి శ్రీనివాస రావు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు డాక్టర్ ఓ రామ్ మోహన్ రావు , శ్రీ ఆర్ నాగేశ్వర రావు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి మోహన్ రావు ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస రావు మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్య అతిధి శ్రీ ఆర్ నాగేశ్వర రావు గారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి సమాజం లో ప్రత్యేకమైన గుర్తింపును పెంపొందించుకోవడం కోసం కొన్ని సూచనలు చేస్తూ తల్లిదండ్రుల పట్ల ఎంతో వినయ విధేయతతో మెలగాలని కోరారు. డాక్టర్ ఓ రామ్ మోహన్ రావు గారు మాట్లాడుతూ ఇంజనీర్లు తమకున్న సాంకేతిక నైపుణ్యముతో సమాజాభివృద్ధి చెందుతుందని ఇంజనీర్ తన నైపుణ్యాన్ని ఆధునీకరించుకోవాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి మోహనరావు మాట్లాడుతూ ఏ సంస్థకైనా వ్యక్తికైనా ప్రస్తుతమున్న ఉన్నత స్థాయి శాశ్వతం కాదని ఆలా కొనసాగాలంటే సాంకేతికంగా అభివృద్ధి సాధించాలని కోరారు. ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ టి శ్రీనివాస రావు మాట్లాడుతూ మారుతున్న సాంకేతికత ప్రతి ఇంజనీరుకు పెద్ద సవాలుగా ఉందని సాంకేతిక నైపుణ్యాభివృద్ధి ద్వారా సమర్థవంతంగా ఎదుర్కోవాలని కోరారు.

అనంతరం ముఖ్య అతిధులను శాలువా పుష్ప గుచంతో సత్కరించారు. ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన , పోస్టర్ ప్రెసెంటేషన్ , లోగో డిజైన్ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని , విద్యార్థులకు బహుమతులు చేసారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు , కార్యాలయ సిబ్బంది 400 మంది విద్యార్థిని విద్యార్థులు వివిధ శాఖాధిపతులు ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్స్ బి గణేష్ , టి గోపి, ఏ ఓ డామియర్ పాల్గొన్నారు.

సెప్టెంబర్ 15 గురువారం నుండి శుక్ర మౌఢ్యమి ప్రారంభం... డిసెంబర్ 2 వరకు శుక్ర మౌఢ్యమి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జ్యోతిష్య శాస్త్రం రెండు రకాల మౌఢ్యమిల గురించి చెబుతోంది. ఒకటి శుక్ర మౌఢ్యమి, మరొకటి గురు మౌఢ్యమి. సెప్టెంబర్ మాసం 15 వ తేదీనుండి డిసెంబర్ 2 వ తేదీ వరకు అనగా 79 రోజులపాటు శుక్ర మౌఢ్యమి ఉంటుంది. మౌఢ్యమినే వాడుక భాషలో మూడం అంటారు.

నవగ్రహాలు సూర్యుడి చుట్టూ తిరుగుతాయి. భూమి, సూర్యుడు ఒక గ్రహానికి ఒకే వరుసలో ఉన్నప్పుడు ఆ గ్రహం భూమిపై ఉన్నవారికి కనపడదు. దీన్నే అస్తంగత్వం లేదా మూడం అంటారు. గ్రహాలకు రాజు సూర్యుడు అంటే సూర్యుడికి అత్యంత సమీపంలోకి ఏ గ్రహమైనా వస్తే ఆగ్రహం తన శక్తిని కోల్పోతుంది, అలా గురువు సూర్యుడికి దగ్గరగా వచ్చినప్పుడు గురు మౌఢ్యం, శుక్రడు సూర్యుడికి దగ్గరగా వచ్చినప్పుడు శుక్ర మౌఢ్యం వస్తుంటాయి. ఆ సమయంలో అవి బలహీనంగా మారిపోతాయి. అందుకే దానికి మూఢం అనే పేరు పెట్టి శుభ కార్యాలకు దూరంగా ఉండమని శాస్త్రాలు చెబుతున్నాయి. అయితే అన్ని గ్రహాలకు ఈ పరిస్థితి వస్తున్నప్పటికీ ప్రధానంగా శుభ గ్రహాలైన గురువు, శుక్రునకు శక్తి హీనత మాత్రమే దోషంగా పరిగణిస్తుంది జ్యోతిష్య శాస్త్రం.

గురు, శుక్రులు సూర్యుడికి అత్యంత దగ్గరగా ఉన్నప్పుడు మూఢాలుగా పరిగణించి ఆ రోజుల్లో ఎలాంటి శుభ కార్యాలు చేయకూడదు అని చెబుతారు. ఏ శుభ కార్యక్రమానికైనా గురు శుక్రులు బాగుండాలని, శక్తివంతంగా ఉంటే శుభం జరుగుతుందని విశ్వసిస్తారు. మూఢం సమయంలో ఏదైనా శుభకార్యం చేసినా అశుభం జరుగుతుందని. కష్టం కలుగుతుందని, నష్టం వాటిల్లుతుందని జ్యోతిష్య పండితులు చెబుతున్నారు.

శుక్రమౌఢ్యమి కాలంలో ప్రకృతి సంపద క్షీణిస్తుంది. సముద్రం. ఆటు, పోటులలో మార్పులు వస్తాయి. శుక్రగ్రహ పాలిత ద్వీపాలకు, ప్రదేశాలకు భూకంప ప్రమాదాలు పొంచి ఉంటాయి. స్త్రీల మీద అత్యధికంగా అత్యాచారాలు జరిగే అవకాశాలుంటాయి. శుక్రుడు సంసార జీవితానికి, శృంగార జీవితానికి కారకుడు జాతకంలో శుక్రుడు బల హీనంగా ఉంటే సంసారజీవితం సజావుగా సాగదు. ఇలాంటి వారు ఇంద్రాణీ దేవి స్తోత్రం పారాయణం చేయాలి.

మూఢంలో చేయతగినవి

అన్నప్రాసన చేసుకోవచ్చు.

ప్రయాణాలు చేయవచ్చు.

ఇంటి మరమ్మత్తులు చేసుకోవచ్చు.

భూములు కొనుగోలు, అమ్మకాలు, అగ్రిమెంట్లు చేసుకోవచ్చు.

నూతన ఉద్యోగాల్లో చేరవచ్చు. విదేశాల్లో ఉద్యోగం కోసం వెళ్ళవచ్చు.

నూతన వాహనాలు, వస్త్రాలు కొనవచ్చు.

జాతకర్మ,, జాతకం రాయించుకోవడం, నవగ్రహ శాంతులు, జప, హోమాది శాంతులు, గండనక్షత్ర శాంతులు ఉత్సవాలు చేయవచ్చు.

సీమంతం, నామకరణం, అన్నప్రాసనాది కార్యక్రమాలు చేయవచ్చు. గర్భిని స్త్రీలు, బాలింతలు తప్పనిసరి పరిస్థితితులలో ప్రయాణం చేయాల్సి వస్తే శుభ తిథులలో అశ్విని, రేవతి నక్షత్రాలలో శుభ హోరలో భర్తతో కలిసి ప్రయాణం చేస్తే శుక్రదోషం వర్తించదని శాస్త్రం సూచిస్తుంది.

మూఢంలో చేయకూడనివి.

వివాహాది శుభ కార్యాలు జరుపకూడదు.

లగ్నపత్రిక రాసుకోకూడదు. వివాహానికి సంబంధించిన మాటలు కూడా మాట్లాడుకోరారు.

పుట్టు వెంట్రుకలు తీయించరాదు.

గృహ శంకుస్థాపనలు చేయ రాదు.

ఇల్లు మారకూడదు.

ఉపనయనం చేయకూడదు.

యజ్ఞాలు, మంత్రానుష్టానం, విగ్రహా ప్రతిష్టలు, ప్రతాలు చేయకూడదు.

నూతన వధువు ప్రవేశం, నూతన వాహనం కొనుట పనికిరాదు.

బావులు, బోరింగులు, చెరువులు తవ్వించకూడదు

వేదావిధ్యా ఆరంభం, చెవులు కుట్టించుట. నూతన వ్యాపార ఆరంభాలు మొదలగునవి చేయకూడదు.

ఆకుకూరలు వాడడం వల్ల ఎముకలు బలంగా ఉంటాయి

కాల్షియం మన శరీరానికి ఎంతో అవసరం. ఎముకలు, దంతాలు బలంగా ఉండటానికి కాల్షియం ప్రధాన బాధ్యత వహిస్తుంది. నరాల ద్వారా మెదడుకు సందేశాలు పంపేందుకు కాల్షియం అవసరం. హార్మోన్ల విడుదల, కండరాలు, నరాల పనితీరుకు కాల్షియం అవసరం. మేయో క్లినిక్ ప్రకారం, మన శరీరానికి ఎంత కాల్షియం అవసరం అనేది.. మన వయసు మీద లింగంపై ఆధారపడి ఉంటుంది. 19-50 సంవత్సరాల వయస్సు ఉన్నవారికి రోజుకు 2,500 మిల్లీగ్రాముల కాల్షియం అవసరం. యాభై కంటే ఎక్కువ వయసు ఉన్న వ్యక్తులకు రోజుకు 2,000 మిల్లీగ్రాముల కాల్షియం అవసరం. శరీరంలో కాల్షియం లోపిస్తే.. ఎముకలు బలహీనపడి ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కాల్షియం లోపం కారణంగా బోలు ఎముకల వ్యాధి వచ్చే అవకాశం ఉంది . పిల్లల్లో కాల్షియం లోపం ఉంటే.. వారిలో ఎదుగుదల సరిగ్గా ఉండదు. శరీరంలో తగినంత పరిమాణంలో ఉండేలా చూసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. డైరీ ఉత్పత్తులలో కాల్షియం అధికంగా ఉంటుంది. కొంతమంది డైరీ ఉత్పత్తలను ఇష్టపడరు, వీగన్స్ డైరీ ఉత్పత్తులు తీసుకోరు. వీరు శరీరానికి సరిపడా కాల్షియం పొందడం కష్టం అవుతుంది. వీగన్స్‌లో ఎక్కువగా కాల్షియం లోపం కనిపిస్తుంది.

వీగన్స్ ఇవి తినండి: శరీరానికి కాల్షియం అందించడానికి పాలు తాగాల్సిన అవసరం లేదని, సప్లిమెంట్లు కూడా తీసుకోవాల్సిన పని లేదని పోషకాహార నిపుణురాలు నితికా తన్వర్ అన్నారు. పాలు, జంతువుల నుంచి లభించే కాల్షియం కంటే.. ప్లాంట్ బేస్డ్ కాల్షియం మంచిదని నితికా తన్వర్ చెప్పారు. వెజిటేరియన్స్, వీగన్స్‌కు ఈజీగా కాల్షియం లభించే ఆహార పదార్థాలను ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో వివరించారు.

తోటకూర.. తోటకూర తరచుగా మన డైట్‌లో చేర్చుకుంటే.. ఎముకలు బలపడతాయి. తోటకూరలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. కాల్షియం ఎముకలు ఏర్పడటానికి, అభివృద్ధికి చాలా ముఖ్యం.

సెలరీ.. శాకాహారులు ఆకుకూరలు ఎక్కువగా తినాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. సెలెరీలో నియాసిన్, థయామిన్, సోడియం, ఫాస్పరస్, పొటాషియం, కాల్షియం వంటి విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేపు చేస్తాయి.

మీరు డైరీ ఉత్పత్తులు తీసుకోకపోతే.. నువ్వులు మీకు బెస్ట్ ఆప్షన్. నువ్వులలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. 100 గ్రాముల నువ్వులలో దాదాపు 975 mg కాల్షియం లభిస్తుంది. నువ్వులతో స్వీట్స్, రకరకాల వంటకాలు చేసుకోవచ్చు.

రాగులు.. రాగులలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. కాల్షియం లోపాన్ని దూరం చేయడానికి రాగులు మీకు సహాయపడతాయి. తరచుగా మీ డైట్‌లో రాగులు చేరిస్తే.. ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. రాగులు తింటే ఎముకలు ధృడంగా మారతాయి, బోన్ ఫ్రాక్చర్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. రాగులతో జావ, రోటీ, రాగి ముద్ద వంటి రెసిపీస్ చేసుకుని ఎంజాయ్ చేయవచ్చు.

వెల్లుల్లి తింటే షుగర్ తగ్గుతుందా..

సాధారణంగా మనం వెల్లుల్లిని వంటలు ఎక్కువగా వాడుతూ ఉంటాం. వెల్లుల్లిలో ఎన్నో అద్భుతమైన గుణాలు ఉన్నాయి. కానీ డయాబెటిస్ ఉన్న వాళ్ళు వెల్లుల్లిని తీసుకోవచ్చా లేదా అనేది ఇప్పుడు తెలుసుకుందాం. మామూలుగా హై కొలెస్ట్రాల్ లెవెల్స్, హై బ్లడ్ ప్రెషర్ ఉన్న వాళ్ళు వెల్లుల్లి తీసుకుంటే మంచిదని డాక్టర్లు రికమండ్ చేస్తూ ఉంటారు.

హృదయ ఆరోగ్యానికి వెల్లుల్లి మంచిది. బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గించడానికి పచ్చి వెల్లుల్లి బాగా ఉపయోగపడుతుందని 2006లో చేసిన స్టడీ చెబుతోంది. 2014లో చేసిన స్టడీ కూడా ప్రతి రోజూ వెల్లుల్లి తీసుకోవడం వల్ల షుగర్ లెవెల్స్ తగ్గుతాయని చెప్పింది. వెల్లుల్లిలో విటమిన్ బి6, విటమిన్ సి ఉంటాయి. విటమిన్ బి 6 కార్బోహైడ్రేట్ మెటబాలిజమ్ మీద ఇన్వాల్వ్ అయి ఉంటుంది. ఇక ఇది ఇలా ఉంటే విటమిన్ సి బ్లడ్ షుగర్ లెవెల్స్‌ని మెయింటైన్ చేస్తోంది.

వెల్లుల్లి వల్ల కలిగే లాభాలు:

కార్డియో వాస్కులర్ ఆరోగ్యానికి వెల్లుల్లి మేలు చేస్తుంది.

కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తుంది.

బ్లడ్ ప్రెజర్‌ను తగ్గిస్తుంది.

ఇందులో యాంటీ ట్యూమర్ ఎఫెక్ట్ ఉంటుంది. క్యాన్సల్ సెల్స్ గ్రోత్‌ను తగ్గిస్తుంది.

యాంటీ బ్యాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్ గుణాలు ఇందులో ఉంటాయి.

వెల్లుల్లి తినడం వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స్ : గుండెల్లో మంట, గ్యాస్, వికారం, వాంతులు, డయేరియా

వెల్లుల్లిని డైట్‌లో ఎలా తీసుకోవాలి..? వెల్లుల్లి ఘాటుగా ఉండడం వల్ల చాలా మంది ఇష్టపడరు. మీకు కనుక నచ్చితే వెల్లుల్లిని మీరు ముక్కలు కింద కట్ చేసుకుని.. సలాడ్స్ వంటి వాటిలో వేసి తీసుకోవచ్చు. అయితే ఎంత వెల్లుల్లిని తీసుకోవచ్చు అనేది కూడా చూద్దాం... వెల్లుల్లిని తీసుకోవడానికి లిమిట్ అంటూ ఏమీ లేదు. మీకు నచ్చిన విధంగా తీసుకోవచ్చు. ఘాటుగా ఉంటుంది కాబట్టి ఎక్కువ తినాలనుకుంటే ఎక్కువ తినొచ్చు. తక్కువ తినాలనుకుంటే తక్కువ తినొచ్చు.

వెల్లుల్లి సప్లిమెంట్స్ ఉన్నాయా..? వెల్లుల్లి ఇష్టపడని వాళ్ళు సప్లిమెంట్స్‌ని తీసుకోవచ్చు. పాత గార్లిక్ ఎక్స్ట్రాక్ట్ ఇలాంటివి మీరు తీసుకోవచ్చు.

వెల్లుల్లి సప్లిమెంట్స్‌ని తీసుకోవాలంటే మీరు కచ్చితంగా డాక్టర్‌ని కన్సల్ట్ చేయండి. అయితే డాక్టర్ మీకు ఇది కరెక్టేనా కాదా అనేది చెప్తారు.

ఎప్పుడైనా మీరు వెల్లుల్లి సప్లిమెంట్స్‌ని కొనుగోలు చేయాలంటే మంచి కంపెనీ నుండి కొనుగోలు చేయండి. ఇలా చేయడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలను పొందొచ్చు.

సరైన కంపెనీ లేదా క్వాలిటీ లేని వాటిని కొనుగోలు చేస్తే సమస్యలు కలగొచ్చు. దానితో ఇబ్బంది పడతారు.

చివరగా... మీ ఆహారం రుచి, నాణ్యత బాగుండాలంటే వెల్లుల్లిని తప్పకుండా తీసుకుంటూ ఉండండి. ఆరోగ్యానికి ఇది ఎంతో మేలు చేస్తుంది. కాబట్టి రెగ్యులర్‌గా మీరు చేసే వంటల్లో వెల్లుల్లిని వేసుకోవచ్చు. అయితే మీరు వెల్లుల్లిని రెగ్యులర్‌గా ఉపయోగించండి. తాజాగా ఉండే వెల్లుల్లిని మాత్రమే ఉపయోగించండి. సప్లిమెంట్స్‌ను కూడా కావాలంటే మీరు తీసుకోవచ్చు. కానీ, కొనుగోలు చేసే ముందు డాక్టర్‌ని కన్సల్ట్ చేయండి.

గుడ్డు రోగనిరోధక శక్తి పెంచుతుంది

గుడ్లు చాలా మంది ఇష్టపడే ఆహారం. ఇది మీకు వివిధ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. మనకు అందుబాటులో ఉన్న బహుముఖ ఆహారాలలో గుడ్లు ఒకటి. సెలీనియం, విటమిన్ D, B6, B12 మరియు జింక్, ఇనుము మరియు రాగి వంటి ఖనిజాలతో సహా గుడ్లు ప్రోటీన్ మరియు పోషకాలకు అసాధారణమైన మూలం. గుడ్లలో ప్రోటీన్లు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది మరియు రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడానికి అవసరమైన విటమిన్లు మరియు ఖనిజాల నిల్వగా నిర్వచించబడింది.

గుడ్లు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అవి ప్రోటీన్ మరియు ఇతర పోషకాలకు అనుకూలమైన మూలం. అయితే, కొలెస్ట్రాల్ స్థాయిలపై గుడ్డు అధికంగా ఉండే ఆహారం యొక్క ప్రభావం మరియు టైప్ 2 మధుమేహం ఉన్నవారు గుడ్లు తినాలా? అనే ఆందోళనలు ఉన్నాయి మీరు గుడ్లు తినడం పూర్తిగా మానేస్తే ఏమి జరుగుతుందో ఈ కథనంలో మేము విశ్లేషిస్తాము.

గుడ్డు తినడం పూర్తిగా మానేస్తే ఏమవుతుంది? గుడ్లు లేకపోవడం మన ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసుకునే ముందు, గుడ్లు తీసుకోవడం మీ ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో ఇక్కడ ఉంది.

బరువు తగ్గడంలో సహాయపడవచ్చు కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉండటంతో పాటు, గుడ్లు రక్తంలో ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గించడం ద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ ప్రకారం, అల్పాహారం కోసం గుడ్లు తక్కువ కేలరీలతో గరిష్ట శక్తిని అందించడం ద్వారా మరియు ఆరోగ్యకరమైన శక్తి సమతుల్యతను కాపాడుకోవడం ద్వారా బరువు తగ్గడంలో సహాయపడవచ్చు.

కొలెస్ట్రాల్ స్థాయి 50 గ్రాముల బరువున్న పెద్ద గుడ్డులో 186 మిల్లీగ్రాముల కొలెస్ట్రాల్ ఉంటుంది. రోజువారీ సిఫార్సు మొత్తంలో 62 శాతం. అంటే ప్రజలు రోజుకు మూడు లేదా అంతకంటే ఎక్కువ గుడ్లు సులభంగా తినవచ్చు. కాబట్టి, గుడ్లు కొలెస్ట్రాల్ సమతుల్యతకు ముప్పు కలిగిస్తాయి. రోజుకు 1-3 గుడ్లు తినే వారి 'మంచి' కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. గుడ్లు మన కొలెస్ట్రాల్ స్థాయిలపై ప్రభావం చూపుతాయి. దీనికి విరుద్ధంగా, 70 శాతం మంది ప్రజలు 'చెడు' LDL కొలెస్ట్రాల్‌లో ఎటువంటి మార్పును అనుభవించలేదు.

ఎవరు ప్రభావితం అవుతారు? మిగిలిన అధ్యయనంలో పాల్గొన్నవారిలో, 'చెడు' కొలెస్ట్రాల్ స్థాయిలు కొద్దిగా పెరిగాయి. ఇది ఆందోళన కలిగించే విషయం అయినప్పటికీ, గుడ్లు తినడం వల్ల 'చెడు' LDL కణాల స్థాయి పెరుగుతుంది. మరియు పెద్ద LDL కణాలు ఉన్న వ్యక్తులు గుండె జబ్బుల ప్రమాదాన్ని తక్కువగా కలిగి ఉంటారు. ఫలితాల ప్రకారం, రోజుకు మూడు గుడ్లు తినడం ఆరోగ్యకరమైన వ్యక్తులపై ఎటువంటి ప్రభావం చూపదు. అయితే ఆరోగ్య సమస్యలతో బాధపడేవారు గుడ్లు తీసుకోవడంలో జాగ్రత్తలు తీసుకోవాలి.

టైప్ 2 డయాబెటిస్ కొలెస్ట్రాల్ సమస్య కాకుండా, మరొక ఆందోళన ఏమిటంటే, టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు గుడ్లు తినవచ్చా? గుడ్డు వినియోగం అథెరోస్క్లెరోసిస్‌కు దోహదం చేస్తుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. టైప్ 2 మధుమేహం ఉన్నవారు గుడ్లు తీసుకోవడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తేలింది.

గుడ్లు తక్కువగా తీసుకోవాలి టైప్ 2 మధుమేహ వ్యాధిగ్రస్తులపై జరిపిన ఒక అధ్యయనం ప్రకారం, మూడు నెలల పాటు వారానికి ఆరు రోజులు రోజుకు రెండు గుడ్లు తినడం వల్ల రక్తంలోని కొలెస్ట్రాల్ స్థాయిలు లేదా కొలెస్ట్రాల్‌పై గణనీయమైన ప్రభావం ఉండదు. అలాగే, అనేక ఆరోగ్య ప్రభావాలు మన ఆహారంలోని ఇతర భాగాలపై ఆధారపడి ఉంటాయి. ఉదాహరణకు, తక్కువ కార్బ్ ఆహారం మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఉత్తమ ఆహారంగా పరిగణించబడుతుంది. గుడ్లతో కలిపి తింటే గుండె జబ్బులు వచ్చే ప్రమాద కారకాలు పెరగవు. టైప్ 2 డయాబెటిస్ మరియు కార్డియోవాస్కులర్ వ్యాధి ఉన్న వ్యక్తులు పరిమితం చేయబడిన గుడ్డు వినియోగం వల్ల ప్రభావితం కాదు. ఫలితంగా, ఈ కారకాలు గుడ్డు వినియోగాన్ని నిలిపివేసే అవకాశాన్ని మినహాయించాయి.

మీరు గుడ్లు తినడం మానేస్తే ఏమి జరుగుతుంది? మీరు గుడ్లు తినడం మానేస్తే, ఏమీ జరగదు. అయితే, మీరు మీ పోషకాహారం కోసం గుడ్లపై ఎక్కువగా ఆధారపడినట్లయితే, మీరు గుడ్లను వదులుకుంటే వాటి ప్రయోజనాలను భర్తీ చేయడానికి మీరు మరొక మార్గాన్ని కనుగొనవలసి ఉంటుంది. శాకాహార ఆహారం యొక్క ప్రత్యామ్నాయ పోషక ఉత్పత్తులు జంతు ఉత్పత్తులకు సమర్థవంతమైన ప్రత్యామ్నాయాలు. ఉదాహరణకు, టోపు, సోయా మరియు ఇతర ఆహార ఉత్పత్తులు శాఖాహార ఆహారాన్ని అనుసరించే లేదా గుడ్లు తినడం మానేయాలనుకునే వారికి ప్రత్యామ్నాయాలను అందిస్తాయి. అదనంగా, మీరు మీ ఆహారాన్ని విస్తరించడం ద్వారా మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు.

గుడ్లకు బదులుగా ప్రోటీన్ యొక్క ప్రధాన వనరులు సీఫుడ్ తెల్ల మాంసం చికెన్ పాలు చీజ్ పెరుగు బీన్స్ పోషక ఈస్ట్ జనపనార విత్తనాలు బటానీలు స్పిరులినా క్వినోవా మొలకెత్తిన ధాన్యాలు సోయా పాలు ఓట్స్ అడవి బియ్యం చియా విత్తనాలు గింజలు.

గుడ్లు మీ ప్రోటీన్ యొక్క ఏకైక మూలం అయితే, ఆ అలవాటును మార్చడానికి మరియు ఇతర ప్రోటీన్ మూలాలను పొందడానికి ఇది సమయం. మరియు నిజాయితీగా, మీరు గుడ్లు తినడం పూర్తిగా మానేస్తే మీ శరీరానికి ఏమీ జరగదు. కానీ ప్రోటీన్ యొక్క ప్రాథమిక మరియు ఏకైక మూలం గుడ్లు అయిన వారికి, అకస్మాత్తుగా గుడ్ల వినియోగాన్ని ఆపడం వలన జీర్ణ సమస్యలు మరియు మలబద్ధకం వంటి చిన్న దుష్ప్రభావాలు ఏర్పడవచ్చు.

కొలెస్ట్రాల్ ఎక్కువైతే ఆరోగ్య సమస్యలు

కొలెస్ట్రాల్ మైనం లాంటి పదార్థంలో. కొలెస్ట్రాల్ శరీరానికి ఎంతో అవసరం. శరీరంలో హార్మోన్లు, విటమిన్లు, కొత్త కణాలను ఉత్పత్తి చేయడానికి ఇది సహాయపడుతుంది. కానీ దీని స్థాయిలు మితిమీరితేనే.. ప్రమాదం. సాధారణంగా రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయులు, 200 ఎంజీ/డీఎల్ మించకూడదు. రక్తంలో కొవ్వు నిల్వలు ఎక్కువగా ఉండే గుండె సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ప్రతి 1 మిల్లీ గ్రాము చెడు కొవ్వు పెరిగితే గుండెపోటు పెరిగే ప్రమాదం ఒకశాతం పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో కొలెస్ట్రాల్ ఎక్కువైతే గుండె సమస్యలతో సహా ఎన్నో ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కొలెస్ట్రాల్ స్థాయిలు మితిమీరితే.. హైపర్‌టెన్షన్, ఊబకాయం, గుండెపోటు, నుడుము నొప్పు, కీళ్ల నొప్పులు, వెన్నునొప్పులు, కిడ్నీ సమస్యలు, స్ట్రోక్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. వీటిని దృష్టిలో ఉంచుకుని కొలెస్ట్రాల్ కంట్రోల్‌లో ఉంచుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

మన డైట్‌లో ఆరోగ్యకరమైన, పోషక ఆహార పదార్థాలను తీసుకోవాలని ఘజియాబాద్‌లోని మణిపాల్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ డైటీషియన్, న్యూట్రిషనిస్ట్ డాక్టర్ అదితి శర్మ అన్నారు. ఇవి తక్కువ సాంద్రత ఉన్న లిపోప్రోటీన్ (%ూణూ%) కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తాయని అన్నారు. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిని పెంచే సంతృప్త కొవ్వును అధికంగా ఉండే.. ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని డాక్టర్ అదితి శర్మ అన్నారు. కొలెస్ట్రాల్ స్థాయిని పెంచే కొన్ని ఆహార పదార్థాలను తెలిపారు.



డీప్ ఫ్రైడ్ ఆహారం.. ఫ్రై చేసిన ఆహార పదార్థాల్లో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి హాని చేస్తాయి. మీరు ఆహారం ఫ్రై చేయడానికి ఆరోగ్యకరమైన ఎడిబుల్ ఆయిల్ లేదా ఎయిర్ ఫ్రయ్యర్ వాడితే మంచిది. వేయించిన ఆహారంలో క్యాలరీలు, ట్రాన్స్ ఫ్యాట్స్ కూడా ఎక్కువగా ఉంటాయి. వీటిని అప్పుడప్పుడు మాత్రమే తినాలి. ట్రాన్స్ ఫ్యాట్ ఆరోగ్యానికి మంచిది కాదు. వేయించిన ఆహారం ఎక్కువగా తింటే.. గుండె జబ్బులు, ఊబకాయం, డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉంది.

ఐస్ క్రీమ్, కేక్స్.. లడ్డూలు, కుకీలు, కేకులు, ఐస్ క్రీం వంటి డెజర్ట్‌లలో సంతృప్త కొవ్వు, షుగర్, శుద్ధి చేసిన పిండి పదార్థాలు ఉంటాయి. వీటిలో ఏది తిన్నా.. శరీరంలో ట్రైగ్లిజరైడ్, కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీని వల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. కుకీలు, కేకులు, ఐస్ క్రీంలో శరీరానికి అవసమైన విటమిన్లు, మినరల్స్, ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండవు. కేకులు, ఐస్ క్రీమ్‌లు ఎక్కువగా తినడం వల్ల ఆరోగ్యమైన దెబ్బతింటుంది, త్వరగా పెరుగుతారు.

ప్రాసెస్డ్ మీట్.. సాసేజ్, బేకన్, ఇతర ప్రాసెస్ చేసిన మాంసాలలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. సాధారణంగా బేకన్, సాసేజ్‌లు, హాట్ డాగ్‌లు తయారు చేయడానికి కొవ్వు ఎక్కువగా ఉన్న మాంసాన్ని వాడతారు. వీటిని ఎక్కువగా తింటే.. గుండె సమస్యలు, పెద్దపేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. ప్రాసెస్ చేసిన మాంసంలో పోషకాహారం తక్కువగా ఉంటుంది, ఉప్పు కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. దీన్ని తినడం పూర్తిగా మానేయడం మేలు. ఎవరైనా ప్రాసెస్ చేసిన మాంసాన్ని తినాలనుకుంటే, లీన్ టర్కీ, చికెన్‌తో చేసిన డెలి మాంసం తినొచ్చు.

బేక్డ్ ఫుడ్.. బేకరీ ఫుడ్‌లో కొలెస్ట్రాల్, వెన్న, చక్కెర అధికంగా ఉంటాయి. వీటిలో చెడు కొలెస్ట్రాల్ చాలా ఎక్కువగా ఉంటుంది, ఇది అథెరోస్క్లెరోసిస్‌కు దారిదీస్తుంది. ఈ వ్యాధిలో, రక్త నాళాలలో ఫలకం (కొలెస్ట్రాల్, కొవ్వు, కాల్షియం పేరుకుపోతుంది, ఇది ముఖ్యమైన అవయవాలకు రక్త ప్రవాహాన్ని అడ్డుకుంటుంది. మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే.. బేకరీ ఫుడ్‌కు దూరంగా ఉండటం మంచిది.

జంక్ ఫుడ్.. జంక్ ఫుడ్ ఎక్కువగా తింటే.. డయాబెటిస్, గుండె జబ్బులు, ఊబకాయం వంటి దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. జంక్ ఫుడ్ తినేవారిలో కొలెస్ట్రాల్, బెల్లీ ఫ్యాట్, కడుపు ఊబ్బరం, రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే అవకాశం ఉంది.

లోషన్, స్ప్రే, పౌడర్, క్రీమ్.. ఏ సన్‌స్క్రీన్ మీకు మంచిది?

సన్‌స్క్రీన్ కేవలం ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు, వేసవి కాలంలో మాత్రమే వాడాలని కొంత మంది అనుకుంటారు. కానీ, అది నిజం కాదు. ఏడాది పొడవునా సన్‌స్క్రీన్ వాడాల్సిందే. చర్మ సంరక్షణ కోసం సన్‌స్క్రీన్ వాడాలని డెర్మటాలజిస్టులు సూచిస్తుంటారు.

సన్‌స్క్రీన్ వాడకపోవడం వల్ల UV-సంబంధిత చర్మ క్యాన్సర్‌లు మరియు అకాల చర్మం ముడతలు పడే ప్రమాదం ఉంది. దానిని మీ ముఖం మీద మాత్రమే వాడితే సరిపోదు. చర్మ క్యాన్సర్ అభివృద్ధి చెందే సాధారణ ప్రాంతాలైన తల చర్మం, పెదవులు, చెవులు, మెడ మరియు చేతులు వంటి %ఖఎ% ఎక్స్‌పోజర్‌ను పొందే తరచుగా పట్టించుకోని ప్రాంతాలపై కూడా శ్రద్ధ వహించాలి.

శుభవార్త ఏమిటంటే, లోషన్‌లు, స్ప్రేలు, స్టిక్‌లు, పౌడర్‌లు, జెల్ మరియు మేకప్-SPF హైబ్రిడ్‌లతో సహా వివిధ సన్‌స్క్రీన్ ఫార్ములేషన్‌లు మార్కెట్‌లో ఉన్నాయి. మీరు ఏ రకమైన సన్‌స్క్రీన్ ను ఎంచుకున్నా.. కనీసం 30 SPFతో నీటి-నిరోధక ఎంపికను ఎంచుకోవాలని డెర్మటాలజిస్టులు సూచిస్తున్నారు.

మీరు సన్‌స్క్రీన్ గురించి ఆలోచించినప్పుడు, తెల్లటి క్రీమ్ లేదా లోషన్ గుర్తుకు రావచ్చు. కానీ ఈ సన్‌స్క్రీన్ లు చాలా అప్‌గ్రేడ్ అయ్యాయి. ఇప్పుడు ముఖం మరియు శరీరానికి సంబంధించి టాప్-రేటెడ్ ఆప్షన్‌లు పుష్కలంగా ఉన్నాయి. వాటిలో చాలా తేలికైనవి, అన్ని స్కిన్ టోన్‌లకు మంచివి మరియు ప్రతి బడ్జెట్‌కు తగినవి ఉన్నాయి.

అవి నూనె మరియు నీటి ఎమల్షన్‌లు. ఎమల్షన్‌లు సులభంగా వ్యాప్తి చెందగలవు. దీని వల్ల క్రీములు, లోషన్లు చర్మంపై పూర్తిగా వ్యాపిస్తాయి. దీని వలన మీరు అప్లికేషన్ సమయంలో స్పాట్‌లను కోల్పోయే అవకాశం తక్కువ.

అవి స్కాల్ప్‌పై ఉపయోగించడం చాలా సవాలుగా ఉంటాయి. మేకప్ ధరించేవారు వాటిని మళ్లీ అప్లై చేయడం కష్టంగా ఉంటుంది. కొన్ని ఫార్ములాలు ముఖంపై ఉపయోగించినప్పుడు రంధ్రాలు మూసుకుపోతాయి. వీటిని వాడే ముందు బాటిల్‌పై "నాన్‌కామెడోజెనిక్" అనే పదాన్ని చూసుకోండి.

లోషన్‌లు మరియు క్రీమ్‌లకు స్ప్రే చేయగలికే సన్‌స్క్రీన్ లు ప్రత్యామ్నాయం. ఏరోసోల్‌లు, కంటిన్యూస్ స్ప్రే నాన్‌ఏరోసోల్స్ మరియు పంప్ టాప్‌లు, ముఖం మరియు శరీరానికి సంబంధించిన ఎంపికలు ఉన్నాయి.

చాలా మంది సన్‌స్క్రీన్ స్ప్రేలను అలా కొట్టేస్తే సరిపోతుందని అనుకుంటారు. కానీ, క్రీములు, లోషన్ల వలె స్ప్రే కొట్టిన తర్వాత కూడా రుద్దడం మాత్రం మర్చిపోకూడదు. ఇంట్లో ఉన్న సమయంలో స్ప్రే ఉపయోగించడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. అదే ఆరుబయట స్ప్రే ఉపయోగించడం వల్ల బయట వీచే గాలుల వల్ల స్ప్రే వృథా అవుతుంది.

ఏరోసోల్ స్ప్రే సన్‌స్క్రీన్‌లు సున్నితమైన చర్మాన్ని చికాకు పెట్టగల పదార్థాలను (ఇథైల్ క్లోరైడ్, ప్రొపెల్లెంట్‌లు మరియు డై- మరియు ట్రై-క్లోరోఫ్లోరోమీథేన్ వంటివి) కలిగి ఉండవచ్చు. అలాగే, సన్‌స్క్రీన్ స్ప్రే చేసే సమయంలోనే నేరుగా చర్మంపై కాకుండా.. ముందుకు చేతులతో స్ప్రే చేసుకుని తర్వాత చర్మంపై రుద్దుకోవాలని డెర్మటాలజిస్టులు చెబుతున్నారు.

మల్టీపర్పస్ సన్‌స్క్రీన్ స్టిక్‌లు ముఖం మరియు పెదవుల కోసం ప్రత్యేకంగా రూపొందించనవి. ఈ మధ్యకాలంలో సన్‌స్క్రీన్ స్టిక్స్ చాలా మెరుగు పడ్డాయి. సన్‌స్క్రీన్ స్టిక్‌లలో సాధారణంగా నూనె ఉంటుంది. నీరు ఉండదు మరియు అధిక మైనపు కంటెంట్ వాటిని ఘనమైన ఆకృతిని ఇస్తుంది.

కంటి కింద ఉన్న ప్రాంతాన్ని రక్షించడానికి అవి తరచుగా ఉపయోగించబడతాయి. కానీ అవి మీ ముఖం అంతటా ఉపయోగించడానికి అనుకూలంగా ఉంటాయి. గుర్తుంచుకోవలసిన ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే స్టిక్ ఫార్ములేషన్‌ల విషయానికి వస్తే తక్కువగా అప్లై చేయడం సులభం. మీరు కవర్ చేస్తున్న ప్రాంతంపై సన్‌స్క్రీన్ స్టిక్‌ను నాలుగు సార్లు ముందుకు వెనుకకు రాయాలి. ఆ తర్వాత సన్‌స్క్రీన్‌ను రుద్దాలి.

ఒక్క చోట మాత్రమే రాస్తే సరిపోతుంది అనుకున్న సమయంలో స్టిక్స్ చక్కగా పని చేస్తాయి.

పౌడర్ సన్‌స్క్రీన్‌లు పోర్టబుల్, సన్‌స్క్రీన్‌ని ముఖం మరియు నెత్తిమీద మళ్లీ అప్లై చేయడానికి అనుకూలమైన ఎంపిక. వాటి ఫార్ములాల్లో మినరల్ సన్‌స్క్రీన్‌లు టైటానియం డయాక్సైడ్ మరియు జింక్ ఆక్సైడ్ పొడి రూపంలో ఉంటాయి.

పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యుత్ కనెక్షన్లు తనిఖీలు

విజయనగరం: జిల్లాలోనున్న ప్రభుత్వ పాఠశాలల్లో, కేజీబీవీ కేంద్రాల్లో, వసతి గృహాల్లో ఎమ్.పి.డి.ఓ లు, ప్రత్యేకాధికారులు విద్యుత్ కనెక్షన్లను గురువారం తనిఖీ చేశారు. లూస్ కనెక్షన్లను, వేలాడే వైర్లను విద్యుత్ శాఖ సిబ్బందితో సరిచేశారు. బుధవారం భోగాపురం కేజీబీవీలో జరిగిన విద్యుత్ షాక్ సంఘటన దృష్ట్యా జిల్లా కలెక్టర్ సూర్య కుమారి ఆదేశాలు జారీ చేశారు. అన్ని పాఠశాలలలో, వసతి గృహాలలో విద్యుత్ సరఫరా, ఇతర సేఫ్టీ అంశాలను వెంటనే తనిఖీ చేసి లోపాలుంటే సరి చేయాలని కలెక్టర్ ఆదేశించిన మేరకు ఎంపిడిఓలు హుటాహుటిన పాఠశాలల తనిఖీలు నిర్వహిస్తున్నారు.

హిందీ పక్షోత్సవాల సందర్భంగా విద్యార్థులుకు సర్టిఫికెట్ లు పంపిణీ

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): 74 వ జాతీయ హిందీ పక్షోత్సవాల సందర్భంగా స్థానిక హిందీ విద్యాలయ కార్యాలయంలో వివిధ రకాల పరీక్షలకు సంబంధించి 50 మంది విద్యార్థిని,విద్యార్థులకు ఆదర్శ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షుడు గంటా నూకరాజు సర్టిఫికెట్ లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అత్యధికంగా హిందీ భాష ప్రాచుర్యం పొందిందనీ, హిందీ భాషను నేర్చుకుంటే దేశంలో ఏ ప్రాంతం వెళ్లిన కూడా ఉపాధిఅవకాశాలు దక్కించుకోవచ్చనీ చెప్పారు. ఆదర్శ హిందీ ప్రేమి మండలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్ కృష్ణారావు మాట్లాడుతూ హిందీభాష,జాతీయ భాష ,రాష్ట్రభాష అనీ అన్నారు. ప్రతీ ఒక్కరూ హిందీ నేర్చుకుంటేఎంతో ఉపయోగపడుతుందనీ తెలిపారు. ఈనెల 14 నుంచి 29 వరకు హిందీ భాషోత్సవాల సందర్భంగా 18, 25తేదీలలో హిందీ భాష లో వ్యాసరచన,వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు . 29 న ముగింపు కార్యక్రమం సందర్భంగా బహుమతులు ప్రదానోత్సవం జరగనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 8985647419 నంబర్ ను సంప్రదించాలనీ ఆయన కోరారు.

భర్త వేధింపులు తాళలేక ఆత్మ హత్య ప్రయత్నం



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): భర్త వేధింపులు తాళలేక ఆత్మహత్యకు ప్రయత్నం చేసిన పాళ్ల వాణిశ్రీని పరామర్శించిన ఐద్వా నాయకులు పెద్ద భోగిలి చెందిన సిఆర్ఎఫ్ కానిస్టేబుల్ పాలి రామకృష్ణ వాణిశ్రీ కి కన్నవారిచ్చిన ఆస్తిని అమ్మి డబ్బులు తీసుకురావాలని మూడు సంవత్సరాల నుండి మానసికంగా, శారీరకంగా వేధిస్తూ తనకు రక్షణ లేకుండా చేస్తున్నాడు అని, పైగా తన ముగ్గురు ఆడపిల్లల్లో పెద్ద కుమార్తె అయిన అంగవైకల్యం కలిగిన అమ్మాయిని చిన్న బిడ్డ మూడేళ్ల అమ్మాయిని సాపు బ్రతుకులు మధ్య కొట్టుమిట్టాడుతున్నట్లు కొట్టివేశాడని దాన్ని చూసి తట్టుకోలేక ఆత్మహత్యకు ప్రయత్నం చేశానని ఐద్వా బృందము మరియు జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీదేవి గారితో తన ఆవేదనను తెలియజేశారు. తన తల్లి చిన్నప్పుడే చనిపోయిందని, తల్లి ఆస్తిని తాతయ్య నానమ్మ వాణిశ్రీ పేరుని రాయిగా కోర్టులో ఆస్తిని గెలుచుకోవడం వల్ల ఆస్తంతా తన పేరున రాయాలని ఇబ్బంది పెడుతూ తన ఏ గ్రామంలో ఉన్న ఆ గ్రామం వెళ్లి ఇంట్లోనున్న భౌతికంగా దాడి చేసి కొడుతున్నాడని నాకు రక్షణ కల్పించాలని కోరింది ఐద్వా జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీదేవి మాట్లాడుతూ వాణిశ్రీని ఆత్మహత్యకు ప్రేరేపించిన పాలి రామకృష్ణ వెంటనే అరెస్టు చేయాలని 306 కేసు కట్టి వరకట్న వేధింపుల కింద 498a సెక్షన్ లో పెట్టి వెంటనే అరెస్టు చేయాలని లేనియెడల ఐద్వా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన జిల్లా అంతా చేపడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఇందిర సిహెచ్ చిలకమ్మ ,లక్ష్మి ,కుమారి పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలుగ జేస్తే సహించేది లేదు

పాడేరు, (విశాఖ సమాచారమ్): మ్యుటేషన్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తహసిల్దార్లను ఆదేశించారు. కలెక్టరేట్ నిసి హాల్ నుండి ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారులు, సబ్ కలెక్టర్లు, తహసిల్దార్లు, ఎంపిడిఓలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సు లో కలెక్టర్ మాట్లాడుతూ మ్యుటేషన్ల జారీలో రెవిన్యూ సిబ్బంది కావాలనే ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని, అటువంటి వారందరికీ వివరణ కోరుతూ సంజాయిసీ నోటీసులు జారీ చేయాలని సంయుక్త కలెక్టర్ జే. శివ శ్రీనివాసును, జిల్లా రెవిన్యూ అధికారి బి. ధర్మానిని ఆదేశించారు. మ్యుటేషన్లు, ఇతర డ్రువపత్రాలు జారీలో అవినీతికి పాల్పడినవారిపై కటిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సచివాలయ సేవలను ఎంపిడిఓలు పర్యవేక్షించాలని, తహసిల్దార్లు, సచివాలయ సిబ్బంది తో సమావేశమై వారికి తగు సూచనలు జారీ చేయాలని సబ్ కలెక్టర్లను ఆదేశించారు. మ్యుటేషన్ల జారీకి సంబంధించి తిరస్కరణకు గల కారణాలను ఆఫీస్ నోటులో స్పీకింగ్ ఆర్డర్స్ నమోదు చేయాలని, తిరస్కార కారణం తెలియజేస్తూ అభ్యర్థికి లేఖ రాయాలని ఆదేశించారు. ఊరికే, కుటుంబ సభ్యుల దృవపత్రం లేదని, అఫిడవిట్ లేదని తిరస్కరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మ్యుటేషన్లు జరగక పొవటం వళ్ల గిరిజనులు ప్రభుత్వ పథకాలు అందుకోలేకపోవటం, రేషన్ కార్డు పొందలేక పొవటం బాధాకరమన్నారు.

సచివాలయ సిబ్బంది శత శాతం యాప్ ద్వారా హాజరు నమోదు చేయాల్సిందేనని స్పష్టం చేసారు. సిబ్బంది సచివాలయంకు హాజరై సచివాలయం ద్వారా అందే సేవలను సకాలంలో అందించాలని ఆదేశించారు. పిల్లల ఆరోగ్యం ముఖ్యమని, సచివాలయ ఎ.ఎన్ఎం, మహిళా పోలీస్ గ్రామాలు సందర్శించి అవగాహన కల్పించాలని, వారి ఆరోగ్యం పట్ల భాద్యతగ మెలగాలని, ఎవరో చెప్పిన ఫీడ్ బ్యాక్ మీద ఆధార పడకుండా ఎంపిడిఓలు పర్యవేక్షించాలని ఆదేశించారు. పిల్లలు అనారోగ్యంతో భాద పడకూడదని, హాస్టల్స్, అంగన్వాడి కేంద్రాలు సందర్శించి సమస్యలు తెలుసుకొని తగు చర్యలు తీసుకోవాలన్నారు.

జగనన్న తోడు కోసం 4541 మంది దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని వెంటనే అప్లోడ్ చేయాలని ఆదేశించారు. చిన్న చిన్న వృత్తి పనివారికి అందించే రూ.పది వేలు వారికి అందేలా చూడాలని కోరారు. ఎంపిడిఓ, డీఆర్డిఏ అధికారులు బ్యాంకర్లతో సమావేశమై వారిని ఒప్పించాలన్నారు. జిల్లాకు 13,556 గృహాలు మంజూరయ్యాయని, ఇంకా కొన్ని గృహాలకు రిజిస్ట్రేషన్ జరగలేదని, చింతపల్లిలో 677 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయన్నారు. ఒక వారం లోగా అన్ని రిజిస్ట్రేషన్లు, జియో టేగింగ్ పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా కేంద్రం నుండి కలెక్టర్ తో పాటు, పాడేరు ఐటిడిఏ పిఒ రోణంకి గోపాలకృష్ణ , డి ఆర్ ఓ బి దయానిధి, హౌసింగ్ పిడి, జి. మాడుగుల నుండి సంయుక్త కలెక్టర్ జే. శివ శ్రీనివాసు, రంపచోడవరం నుండి ఐటిడిఏ పిఒ సూరజ్ గనోరే, సబ్ కలెక్టర్ కే. సింహాచలం, ఇతర మండలాల నుండి సబ్ కలెక్టర్ వి. అభిషేక్, తహసిల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 14న, విజయవాడలో జరిగే జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

పాడేరు, (విశాఖ సమాచారమ్): అక్టోబర్ 14 నుండి 18 వరకు విజయవాడలో జరిగే సిపిఐ పార్టీ జాతీయ 24వ, మహా సభలను జయప్రదం చేయాలని, సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి లిజి.ని సత్యనారాయణమూర్తిలి పిలుపునిచ్చారు.

వారు మాట్లాడుతూ: జాతీయ ఉద్యమ కాలం నుండి కమ్యూనిస్టు ఉద్యమాలకు, ప్రజా పొరాటాలకు పురిటి గడ్డగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి రాష్ట్ర రాజకీయ రాజధానిగా పేరుగాంచిన విజయవాడ విజయవాడ నగరంలో మరో చరిత్ర చరిత్రత్మక ఆతిథ్యానికి శ్రీకారం చుట్టింది. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 24 జాతీయ మహాసభలు 2022 అక్టోబర్ 14 నుండి 18 వరకు విజయవాడలో జరుగుతున్నాయి. 1961,1975 లలో సిపిఐ జాతీయ మహాసభలు జయప్రదంగా నిర్వహించిన ఘనత విజయవాడకు ఉన్నది. భారత స్వతంత్ర ఉద్యమ కాలం నుండి సిపిఐ పార్టీ పలు ఉద్యమంలో కీలకపాత్ర పొషించింది. బ్రిటిష్ వలస పాలనకు ,జమిందారి, జాగీర్దారీ విధానాలకు వ్యతిరేకంగా సంస్థానాల రద్దు. బాస సంయుక్త రాష్ట్రాల ఏర్పాటు సామాజిక న్యాయం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని పొరు సల్పంది. భారత కమ్యూనిస్టు పార్టీ నిపేధాలను, నిర్భంధాలను సైతం లెక్క చేయక ప్రజాస్వామ్యవాద ఉక్కుపాదంపై కన్నీరు చేసింది. ప్రజాస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా దున్నేవానికి భూమి దక్కాలని నినాదంతో చారిత్రాత్మక పొరాటాలు నేర్పి లక్షలాది ఎకరాల పేదలకు పంపిణీ చేసింది. గ్రామ దొపిడీకి వ్యతిరేకంగా పెట్టుబడి దారి వర్గాల పాలిట ప్రభంజనమై నిలిచింది వ్యవసాయక్కా భారతవాణిలో అన్నదాతలకు అండగా నిలిచింది. నిరక్షరాస్యతను రూపుమాపేందుకు ప్రజలు చైతన్యం నింపింది. అనంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వారంగా సంస్థలు పరిరక్షణ కోసం అలుపెరగని పొరాటాలు జరిపి ఆశేష త్యాగాలు వచ్చేసి అజరమర శక్తిగా ఎదిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ యూరప్ లోనే అనేక దేశాలు లాంటి అమెరికా దేశాలు వామపక్ష ఉద్యమాలు బలపడుతూ సంకీర్ణ ప్రభుత్వాల్లో భాగస్వాములు కావడం జరుగుతుంది. ప్రపంచంలో మన దేశంలో కూడా ప్రజా కార్మిక వ్యతిరేక మితవాద పాసిష్ట మతోన్మాద శక్తులు పెరుగుతున్నాయి. ముఖ్యంగా భారతదేశంలో నరేంద్ర మోదీ అధికారం చేపట్టాక ప్రజాకంటక నినాదాలు నిర్వహించి అమలు చేస్తున్నారు . ప్రజాస్వామ్య హక్కులు కాలరాస్తున్నారు మతోన్మాదం పెచ్చు రుల్లుతుంది నరశీకరణ పైవేటీకరణ పేరిట ప్రజలపై గుదిబండ మొపుతున్నారు. లాభాలలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారు. నల్ల నోట్లు రద్దు జిఎస్టి బ్యాంకుల విలీకరణ అగ్నిపథ్ అనాలోచిత చిత్ర విధానాలతో జనజీవనం అస్తవ్యస్తమైంది. పెట్రోల్ డీజల్ గ్యాస్ వంట నూనెలు నిత్యవసర వస్తువులు ధరలు రైల్వే బస్ చార్జీలు విపరీతంగా పెరిగాయి మూడు వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చి మోదీ సర్కార్ చారిత్రాత్మక రైతను ఉద్యమంతో వెనక్కు తగ్గి రైతులకు క్షమాపణలు చెప్పి అభాసపాలైంది. దేశంలో నరేంద్ర మోదీ ప్రజా వ్యతిరేక పాలనకు ఈ జాతీయ మహాసభలతో గుణపాఠం చెప్పాలని ఒక ప్రకటనలో పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలయ్య పల్లి వెంకటరమణ, అల్లూరి జిల్లా పార్టీ కార్యదర్శి పాటిక సత్యనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ, ముట్టాదం రాజబాబు,దిసిరి బిమలమ్మ, పెల్ల పొతురాజు విష్ణుమూర్తి, సించాలం, సిపిఐ పార్టీ పాడేరు మండల కార్యదర్శి కూడ రాధాకృష్ణ, జల్లి రాజు బాబు అల్లూరి జిల్లా అన్ని మండల కార్యదర్శి లు తదితరులు పాల్గొన్నారు

దుకాణ సముదాయాలపైకి దూసుకొచ్చిన కారు

పాడేరు చింతపల్లి (విశాఖ సమాచారమ్): ప్రధాన రహదారిలో నిలిపి ఉన్న కారు హ్యాండ్ బ్రేక్ సరిగా చేయకుండా నిలుపుదల చేయడంతో దుకాణ సముదాయాలపైకి దూసుకొచ్చింది. దుకాణ సముదాయాల ఎదుట కాలువ ఉండడంతో ఆ కాలువ వలన దుకాణాల మీదుకు వెళ్లకుండా ఆగింది. ఈ విధంగా దుకాణాల మీదుకు కారు దూసుకు వచ్చిన సందర్భంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని దుకాణ యజమానులు చెబుతున్నారు. ఆ కారును ప్రమాదం నుండి బయటకు తీసేందుకు సుమారు 20 మంది యువకులు శ్రమించినప్పటికీ రాకపోవడంతో ఎట్టకేలకు జెసిబి ని ఏర్పాటు చేసి ఆ కారును బయటకు తీశారు.

"భారతరత్న", "ఇంజనీర్ పితామహుడు" మోక్షగుండం జయంతి సందర్భంగా జివిఎంసి ఇంజనీర్లను సత్కరించిన నగర మేయర్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారతరత్న స్వర్గీయ నవ భారత నిర్మాత ఇంజనీర్ పితామహుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజనీర్లు అందరికీ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆమె ఛాంబర్లో జివిఎంసి ఇంజనీర్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య భారతదేశానికి సుమారు 75 సంవత్సరాలు సేవలందించారని, అలాగే దేశానికి 75 ఏళ్లు ఇంజనీరుగా సేవలందించిన సహాయక ఇంజనీర్ నుండి ప్రధాన ఇంజనీరు వరకూ సేవలందించారని రైల్వే బోర్డు చైర్మన్ గా పని చేసారని, ఆయన సేవలను గుర్తించి, 1955 సంవత్సరంలో భారత ప్రభుత్వం "భారత రత్న" బిరుదు కూడా ఇచ్చిందని తెలిపారు. ఆయన దేశానికి ఇంజనీరుగా ఎన్నో సేవలు అందించారని మంచినీటి సరఫరా, మురుగు నీటి రవాణా, వరద నివారణ పథకాలు, ఆటోమేటిక్ ఫ్లడ్ గేట్లు, అనేక ఆనకట్టల నిర్మాణంలోనూ, సాంకేతిక విద్య వ్యాప్తికి, రైల్వే ట్రిక్షిల నిర్మాణం కొరకు విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని నగర అభివృద్ధి కొరకు జివిఎంసి ఇంజనీరింగ్ విభాగం కృషిచేయాలని, జివిఎంసికి ఇంజనీరింగ్ విభాగం గుండెకాయ వంటిదని, అందరి ఇంజనీర్లు సమిష్టితో పనిచేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సత్కార కార్యక్రమంలో ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు తో పాటు పర్యవేక్షక ఇంజనీర్లు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి

పెదబయలు, పాడేరు, (విశాఖ సమాచారమ్): కలెక్టరేట్ ధర్నాకు తరలిరావాలని సిఐటియు మండల కార్యదర్శి కిలో శరభన్న అంగన్వాడి లకు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా గురువారం పెదబయలు మండల కేంద్రంలో ఉన్న ఐసిడిఎస్ కార్యాలయం వద్దకు వెళ్లిన వారు అంగన్వాడీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మాట్లాడుతూ ప్రస్తుతం పెరిగిన ధరల కనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కారం చేసి రిటైర్మెంట్ బెనిఫిట్ తదితర సదుపాయాలను కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు గైకొలాలని అన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులు అంటూ సంక్షేమ పథకాలకు దూరం చేసే వైఖరిని నిరసించాలని ఉద్యోగ భద్రత కల్పిస్తూ ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించవలసిన స్కీములు వెంటనే కల్పించే

దిసగ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ నెల 20వ తారీఖున పాడేరు కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగె ధర్నాలో మీరందరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొమ్మ పృథ్వీరాజు పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించారు పెరిగిన ధరలను తగ్గించుటకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

ఆహ్వానం

సోదా బుజ్జమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్

రిజిష్టర్డ్ నెం. 87/2017

విశాఖపట్నం

మాతృమూర్తి సేవా పురస్కారం

సెప్టెంబర్ 2022

తేది : 18-09-2022 (ఆదివారం) సా॥ 6-00 గంటలకు

వేదిక : విశాఖ పౌర గ్రంథాలయం, విశాఖపట్నం.

అతిథులు

కల్లల్ ప్రొఫెసర్ డాక్టర్ జి.యస్.ఎన్. రాజు గారు
ఉపకులపతి
సెంచూరియన్ విశ్వవిద్యాలయం

డాక్టర్ మోపిదేవి విజయగోపాల్ గారు
ప్రముఖ మానసిక వైద్యులు,
కవి, రచయిత

శ్రీమతి ఆలపాటి లక్ష్మి గారు
ప్రముఖ రంగస్థల, టి.వి,
సినీ నటీమణి

శ్రీ "పలాస" జనార్ధన్ గారు
ప్రముఖ రంగస్థల,
సినీ నటులు, నిర్మాత

సమన్వయకర్త
వాస్తురత్న శ్రీ వేముల భాస్కరాచారి
లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ హోల్డర్

పురస్కారం స్వీకరించువారు
శ్రీ యం. యస్. మాధవ్ గారు
కుమారి షేక్ మదీనా (మల్లిక) గారు
శ్రీ గంటి వెంకట సంతోష్ అభినయ్ గారు

ప్రత్యేక ఆకర్షణ
అన్నమ్మ పాటలు : శ్రీమతి టి.వి. భానుమతి, శ్రీమతి మాధురి గార్లు
నృత్యాలు : హెడెన్ స్ట్రాట్స్ విద్యార్థులు

త్రాగునీటి సమస్యలు పరిష్కరించండి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): త్రాగునీరు సమస్యలు, డయోరియా మొదలైన వ్యాదులు గల గ్రామాలలో త్రాగునీటి సరఫరా పనులు వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ గ్రామీణ నీటి సరఫరా అధికారులను ఆదేశించారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం ద్వారా జరుగుచున్న ఇంటింటికి కుళాయి, జగనన్న కాలనీలలో పనులు పురోగతిపై బుధవారం కలెక్టరు ఛాంబరులో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ డిశంబరు నాటికి ఈ ఆర్థిక సంవత్సరంనకు కేటాయించిన పనులను పూర్తిచేసి బిల్లులు అప్లోడ్ చేయ్యాలన్నారు. పనులు త్వరితగతిన పూర్తిచేయుటలకు వారాంతపు లక్ష్యాలు నిర్ణయించుకొని పనులు పూర్తిచేయాలన్నారు. ఇంటింటికి మంచినీటి సరఫరా పధకానికి నిధుల కొరత లేదని, అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని కావున పనులు పురోగతిలో జాప్యం ఉండకూడదన్నారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం ద్వారా జరుగుచున్న పనులు ప్రతి దశలోను ఇంజనీర్ల పర్యవేక్షణ జరగాలన్నారు. మెటీరియల్, పనులలో నాణ్యత విషయంలో రాజీపడకూడదని తెలిపారు. అయిదు లక్షల రూపాయల లోపు గల పనులన్నింటిని వెంటనే మొదలు పెట్టాలని ఆదేశించారు. కొత్తగా జాయినయిన అసిస్టెంటు ఇంజనీర్లు మెరుగైన పనితీరు కనబరుచుటకు వారికి శాఖాపరమైన విధులు, ప్రభుత్వ పధకాలపై అవగాహన కల్పించుటకు శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. అస్టిస్టెంటు ఇంజనీర్లు తమ పరిధిలో జరుగుచున్న ప్రతిపనికి నాణ్యత విషయంలో వ్యక్తిగత బాధ్యత వహించాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో సబ్ కలెక్టరు భావన, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంటు ఇంజనీర్లు పాల్గొన్నారు.

వ్యవసాయ గణనశిక్షణా తరగతులు

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): వ్యవసాయ గణాంకాల ద్వారానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సంక్షేమ పధకాల అమలుకు ప్రణాళికలు రూపొందిస్తాయని గణాంక అధికారి ఎమ్.డి. లతీష్ తెలిపారు. మండల గణాంకాధికారులకు మరియు యితర కార్యాలయ సిబ్బందికి వ్యవ సాయ గణన నిర్వహణ పై బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో రాష్ట్ర గణాంఖ అధికారి కార్యాలయం నుండి వచ్చిన గణాంక అధికారి ఎమ్.డి. లతీఫ్ మాట్లాడుతూ రైతులకు సంక్షేమ పధకాల అమలుకు ప్రణాళికలు రూపొందించుటకు ప్రతీ కు 5 సంవత్సరముల కొకసారి వ్యవసాయ కమతాల గణన జరుగుతుందని, సమాచార సేకరణకు శిక్షణ కార్యక్రమం నిర్వహించుట జరుగునని దానిలో భాగంగా ఈ రోజు జల్లా స్థాయిలో శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలపారు. దీనిలో భాగంగా డిశలురు 31, 2022 నాటికి మొదటి దశ గణాంకాలు పూర్తి చేసేందుకు రెవెన్యూ అధికారులు సమాయత్తం కావాలన్నారు. దీనిలో గ్రామంలోని అన్ని సర్వే సబ్ డివిజన్ లో కమతం హక్కుదారులు, కౌలు రైతుల వివరములతో పాటు కుల, లింగ సమాచారము సేకరించాలన్నారు. ఈ శిక్షణ తదుపరి మండలములోని అందరు వి.ఆర్ ఓ. లకు నిర్వహించబడునని వారు గ్రామాలలో ఎన్యుమరేషను నిర్వహిస్తారన్నారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా గణాంక అధికారి పి.వి. రాజు, గణాంక అధికారి కె.బి. రామానుజాచార్యులు, ఉప గణాంకాధికారులు మరియు మండల సహాయ గణాంక అధికారులు డివిజినల్ ఉప గణాంకాధికారులు పాల్గొన్నారు.

21న నులి పురుగుల నివారణ దినోత్సవం

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): నులి పురుగుల నివారణ దినోత్సవం ఈ నెల 21న జరుగుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. నులి పురుగుల నివారణ దినోత్సవం, ఇతర అంశాల పట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం వైద్య అధికారులతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. గ్రామ స్థాయిలో అంగన్వాడీ, ఆశా తదితర సిబ్బంది చొరవ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. నులి పురుగులు నివారణ వలన ఆరోగ్యం మెరుగు అవుతుందని ఆయన చెప్పారు. ఇమ్యునైజేషన్ మెరుగు పడాలి: జిల్లాలో ఇమ్యునైజేషన్ మెరుగు పడాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి పి.హెచ్.సి స్థాయిలో మూడు రోజుల్లో కనీసం 75 శాతం ఇమ్యునైజేషన్ జరగాలని ఆయన స్పష్టం చేశారు. ఇమ్యునైజేషన్ వివరాలు అప్ డేట్ చేయాలని ఆయన ఆదేశించారు. మాతాశిశు రిజిస్ట్రేషన్ లు జరగాలని ఆయన స్పష్టం చేశారు. కొన్ని పి.హెచ్.సిల పరిధిలో రిజిస్ట్రేషన్లు తక్కువగా ఉన్నాయని ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. గర్భిణీలకు ఎనిమియా పరీక్షలు శత శాతం జరగాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు చేయాలని, అనుమానాస్పదంగా ఉన్న వ్యాధులు, తదితర అంశాలపై వైద్య సేవలు అందించాలని ఆయన పేర్కొన్నారు. పాఠశాలలు, పి.హెచ్.సిల మ్యాపింగ్ పక్కాగా జరగాలని ఆయన ఆదేశించారు. పాఠశాల విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు శత శాతం చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.బి. జగన్నాథ రావు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రామ మూర్తి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి టి. జగన్మోహన్, జిల్లా క్షయ నివారణ అధికారి సి.హెచ్. విజయ కుమార్, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వాగ్దేవి, జిల్లా మలేరియా అధికారి కె. పైడి రాజు, జిల్లా గ్రామ పంచాయితీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా మహిళా శిశు అధికారి కె. విజయ గౌరి, వైద్య అధికారులు పాల్గొన్నారు.

అధికార భాషకు ప్రత్యేక గుర్తింపు తేవాలి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): తెలుగు భాషాభిమానిగా తెలుగు శత శాతం అమలుకు కృషి చేయాలని రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను కోరారు. జిల్లా పర్యటనకు గురు వారం విచ్చేసిన రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో అధికార భాష అమలుకు మంచి అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. భాషాభిమానిగా అన్ని శాఖల ఉత్తర ప్రత్యుత్తరాలులో శత శాతం జారీ చేయుటకు, ప్రజల్లో అధికార భాషను పూర్తి స్థాయిలో అమలుకు చర్యలు చేపట్టాలని ఆయన చెప్పారు. అధికార భాషను పూర్తి స్థాయిలో అమలుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు. అంతక ముందు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాషను పాలనా భాషగా అమలుకు చర్యలు చేపట్టిందని అధ్యక్షులు తెలిపారు. తెలుగు భాషను అమలు చేయనివారికపై చర్యలు తీసుకునే విధంగా ప్రత్యేకంగా ఒక నియమావళిని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని ఆయన వివరించారు. నియమావళి అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. మాతృ భాషపై మమకారం ఉండాలని, దానిని పరిరక్షించు కోవాలని ఆయన కోరారు. ఉత్తరాంధ్ర గురజాడ, గిడుగు, రోణంకి తదితర గొప్ప పండితులకు నిలయమైన ఉత్తమ ఆంధ్రాగా అభివర్ణించారు. పి.వి. నరసింహా రావు, జలగం వెంగళరావు, ఎన్.టి.ఆర్, వై.ఎస్.ఆర్ వంటి అప్పటి ముఖ్య మంత్రులు తెలుగు భాషకు కృషి చేశారని, ప్రస్తుత జగన్ మోహన్ రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు పాల్గొన్నారు.

సమాజ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పనలో ఇంజినీర్లది కీలక పాత్ర

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): సమాజ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పనలో ఇంజినీర్లు సేవలు కీలకమని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. గురువారం పంచాయతీ రాజ్ డివిజన్ కార్యాలయం లో ఏర్పాటుచేసిన ఇంజినీర్స్ డే వేడుకలలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలదండవేసి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములైన ఇంజినీర్స్ అందరికీ ఇంజినీర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు, నీతి ప్రపంచ ఖ్యాతి పొందాయన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారిని ఆదర్శంగా తీసుకొని దేశఅభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలన్నారు. ఏ అభివృద్ధి కార్యక్రమం లోనైనా ఇంజినీర్స్ సహకారం ఉంటుందన్నారు. సమాజ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పనలో ఇంజినీర్లు కీలక పాత్ర పోసిస్తారని, మంచి ఇంజినీర్లు కనపరచిన పనితీరు ప్రజల జీవనం లో కనిపిస్తుందన్నారు. మారుమూల గ్రామాలకు రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలని, మీ ఉద్యోగ కాలం లో చేపట్టిన పనులను, సేవలను ప్రజలు పదికాలాలు చెప్పుకొనేలా ఉండాలన్నారు. చేపట్టిన పనులలో నాణ్యత ఉండాలని, పనుల నాణ్యత భవిష్యత్తులో కూడా కనిపించాలని తెలిపారు. ప్రభుత్య భవనాలు స్వంత భవనాలుగా భావించి పనులు చేపట్టాలని, కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. గ్రామాలలో చేపడుతున్న నిర్మాణ పనులను ఇంజినీరింగ్ అసిస్టెంట్లు నిత్యం పర్యవేక్షించాలని, లక్ష్యాలను పూర్తిచేసి జిల్లా అభివృద్ధికి కష్టపడి పనిచేయాలన్నారు.

తమ సర్వీసులో విశేష సేవలందించిన విశ్రాంత ఇంజినీర్లు విజయకుమార్, లక్ష్మణ రావు లను ఈ సందర్భంగా సన్మానించారు. ఉత్తమ సేవలు అందించిన డిప్యూటీ ఇంజినీర్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు , టెక్నికల్ అసిస్టెంట్లకు ప్రశంసా పత్రాలు అందించారు. అనంతరం ఇంజినీర్స్ డే వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణా జి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, పంచాయతీ రాజ్, రోడ్లు భవనాలు, గృహనిర్మాణ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ లకు చెందిన ఇంజినీర్లు పాల్గొనారు.

17న జిల్లా వ్యాప్తంగా మోగా రక్తదాన శిబిరాలు

విజయనగరం: "రక్తదానం చేయటం - సంఘీభావం చాటడం, చేయి చేయి కలుపుదాం- ప్రాణాలను కాపాడుదాం" అనే నినాదాలతో ఈ నెల 17వ తేదీన జిల్లా వ్యాప్తంగా మెగా రక్తదాన శిబిరాలను నిర్వహించనున్నట్లు అదనపు డీఎం & హెచ్‌వో డా. రాణీ సంయుక్త పేర్కొన్నారు. తొమ్మిది రక్తనిధి కేంద్రాల సహాయంతో జిల్లా వ్యాప్తంగా 40 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ మేరకు గురువారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వివరించారు. జిల్లాలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఆ ఒక్కరోజే లక్ష యూనిట్ల రక్తాన్ని సేకరించేందుకు లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, ప్రతి శిబిరం నుంచి కనీసం 2వేల యూనిట్లు సేకరించేందుకు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. జాతీయ రక్తదాన దినోత్సవం అనగా అక్టోబర్ 1వ తేదీ వరకు ఈ శిబిరాలు కొనసాగుతాయని ఆమె వివరించారు.

ఈ మెగా కార్యక్రమంలో భాగంగా రక్తదాతలు https://www.eraktkosh.in పేరుతో ఉన్న యాప్‌లో తమ పేర్లను, వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలు, సచివాలయ సిబ్బంది, జిల్లాలోని యువత, సామాజిక సంస్థల ప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డా. రాణీ సంయుక్త ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అనంతరం ఏపీఆర్వో డి. నారాయణరావు, ఎయిడ్స్ నియంత్రణ విభాగ అధికారులు ఎం. సాక్షి గోపాలరావు, పి. శ్రీనివాసరావులతో కలిసి ఆమె మెగా బ్లడ్ డొనేషన్ డ్రైవ్‌కు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు.

అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించిన ముత్యాల వెంకటేశ్వరరావు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రముఖ వ్యాపారవేత్త ఎం వి ఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు, వారి తనయుడు ముత్యాల సతీష్ అనకాపల్లి మండలం కొత్తూరు పంచాయతీ లో గల ఎన్జీవోస్ కాలనీలో శ్రీ షిరిడి సాయినాథ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా ఆలయ నిర్వహకులు వెంకటేశ్వరరావుకు వేద పండితులచే పూర్ణకుంభంతో వేదమంత్రల మధ్య స్వాగతం పలికారు. సాయంత్రం శ్రీ షిరిడి సాయి నాథ స్వామివారికి పాలాభిషేకంతో మొదలుపెట్టి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వెంకటేశ్వరరావు, సతీష్ ల కు వేద పండితులు ఆశీర్వచనాలు అందించి వారిని సన్మానించారు. ఎం వి ఆర్ యువసేన సభ్యుడైన సుంకర బాబ్జి జన్మదిన వేడుకలు శిరిడి సాయి మందిరంలో ముత్యాల వెంకటేశ్వరరావు సమక్షంలో కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకర బాబ్జి కుటుంబ సభ్యులు మరియు ఎన్జీవోస్ కాలనీ ఆలయ ప్రతినిధులు, ఎం.వి.ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

న్యూ కాలనీలో కార్పొరేటర్ మందపాటి సునీత విస్తృత పర్యటన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మహా విశాఖ నగరపాలక సంస్థ అనకాపల్లి జోన్ 82వ వార్డ్ న్యూ కాలనీలో స్థానిక కార్పొరేటర్ మందపాటి సునీత గురువారం విస్తృతంగా పర్యటించారు. జోనల్ కమిషనర్ కనమహాలక్ష్మి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు తో కలిసి ప్రతీ ఇంటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానికులు తెలియజేసిన వీధి దీపాల సమస్యను మందపాటి సునీత అధికారులకు చూపించారు. రెండు రోజుల్లో న్యూ కాలనీలో ఉన్న అన్ని విద్యుత్ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్థానికుల కోరిక మేరకు అవసరమైన ప్రాంతాల్లో అదనంగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆమె కోరారు. స్థానికుల సహకారం తీసుకొని మురుగు కాలువలన్నీ సక్రమంగా ప్రవహించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రమాదకరంగా ఉన్న చెట్లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తొలగించే చర్యలు చేపట్టాలని వారు సిబ్బందిని కోరారు. స్థానికులు ఫిర్యాదు మేరకు ఎక్కడ ఏ అక్రమ నిర్మాణం జరిగినా సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. తాము ఎప్పుడు అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించే ప్రసక్తే లేదన్నారు. రహదారులపై రోజుల తరబడి అనధికారికంగా పార్కింగ్ చేసి ఉన్న వాహనాలను తొలగించే చర్యలు చేపట్టాలని కోరారు. స్థానికుల సహకారం తీసుకొని కూడల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. స్థానిక శాసనసభ్యులు, మంత్రి గుడివాడ అమర్నాథ్ గారి సహకారంతో న్యూ కాలనీలో రహదారుల నిర్మాణానికి కృషి చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పలు సంస్థల ప్రతినిధులు కడిమిశెట్టి సతీష్, గుండా శ్రీరామ్, కడిమిశెట్టి లక్ష్మణరావు, కొల్లూరి సాయిరాం, పూసర్ల సుధీర్, విఎన్ కే హరినాథ్, పసుమర్తి రాము, కడిమిశెట్టి నవీన్, మొగలిపల్లి సుబ్బారావు, గుండా రమేష్ గుప్తా, శ్రీధరాల మనోజ్, కే శ్రీ రామచంద్ర మూర్తి, గ్రంధి రవికుమార్, భూపతిరాజు వెంకట శ్రీనివాసరాజు, ఆడిటర్ కే శర్మ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పట్టణ శాఖ కార్యదర్శి గైపూరి రాజు, పార్టీ నాయకులు డేనీ, కోన ఉమ, కర్రి భాస్కర్ రావు, పేలూరి కళ్యాణ్, ఈతలపాకు శివ, డొంక సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం ఉత్సవాల సందర్భంగా రాష్ట్రస్థాయి శాస్త్రీయ సంగీత, నృత్య పోటీలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అక్టోబరు 9,10,11 తేదీల్లో విజయనగరం ఉత్సవాలు జరగనున్న సందర్భంగా, రాష్ట్రస్థాయి శాస్త్రీయ సంగీత, నృత్య పోటీలను నిర్వహిస్తున్నట్లు, మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల ప్రిన్సిపల్ ఆర్‌వి ప్రసన్నకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశాల మేరకు, జూనియర్, సీనియర్ విభాగాల్లో శాస్త్రీయ సంగీతం, భరత నాట్యం, కూచిపూడి నృత్య పోటీలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వయసు 10 నుండి20 సంవత్సరాలు వరకు జూనియర్స్ గాను, 21నుండి40 సంవత్సరాలు మధ్య వయస్సులను సీనియర్స్ గాను పరిగణించడం జరుగుతుందన్నారు. ఒక్కో అభ్యర్థికి 10 నిమిషాలు సమయాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉత్తరాంధ్ర (ఉమ్మడి జిల్లాలు)కు సంబంధించి క్వార్టర్ ఫైనల్స్ వరకు పోటీలు, ఈ నెల 26న ఉదయం 9 గంటలకు, మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో జరుగుతాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా క్వార్టర్ ఫైనల్స్‌లో అర్హత పొందిన వారందరికీ, విజయనగరంలోని మహారాజ ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో ఈనెల 29న సెమీ ఫైనల్స్, 30న ఫైనల్ పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 24వ తేదీలోగా తమ దరఖాస్తులను అందజేయాలని ప్రిన్సిపాల్ కోరారు. ఇతర వివరాల కోసం కళాశాల ఫోన్ నెంబరు 08922-223751, మెయిల్ ఐడి mrgcmdvzm@yahoo.com కు సంప్రదించాలని సూచించారు.

శంఘయి సహకార సంస్థ (ఎస్ సిఒ) దేశాధినేతల మండలి సమావేశానికి ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు

విజయవాడ, (పీఐబీ): శంఘాయి సహకార సంస్థ (ఎస్ సిఒ) దేశాధినేతల మండలి సమావేశానికి హాజరు కావడం కోసం ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు శావ్ కత్ మిర్జియోయెవ్ ఆహ్వానించిన మీదట సమర్ కంద్ ను నేను సందర్శించనున్నాను.

ఎస్ సిఒ శిఖర సమ్మేళనం లో నేను సమయోచిత అంశాలు, ప్రాంతీయ అంశాలు, అంతర్జాతీయ అంశాలు, ఎస్ సి ఒ యొక్క విస్తరణ, సంస్థ పరిధి లో పరస్పర హితకరమైన సహకారాన్ని మరియు బహుపక్షీయ సహకారాన్ని మరింతగా విస్తరించడం పై అభిప్రాయాల ను తెలియజేయడం కోసం, అన్య పక్షాల అభిప్రాయాల ను తెలుసుకోవడం కోసం నేను ఉత్సుకత తో ఉన్నాను. వ్యాపారం, ఆర్థిక వ్యవస్థ, సంస్కృతి మరియు పర్యటన రంగాల లో పరస్పర సహకారాని కి సంబంధించిన అనేకమైన నిర్ణయాల ను ఉజ్ బెక్ అధ్యక్షతన ఆమోదించే సూచన లు ఉన్నాయి.

సమర్ కంద్ లో అధ్యక్షుడు శ్రీ మిర్జియోయెవ్ తో సమావేశం కావడం కోసం కూడాను నేను వేచిచున్నాను. ఆయన 2018వ సంవత్సరం లో భారతదేశాన్ని సందర్శించడాన్ని నేను ఆత్మీయంగా జ్ఞప్తికి తెచ్చుకొంటున్నాను. ఆయన 2019వ సంవత్సరం లో జరిగిన వైజ్ఞాంట్ గుజరాత్ సమిట్ కు కూడాను గౌరవ అతిథి గా విచ్చేశారు. దీనికి అడనం గా, నేను సమిట్ కు హాజరు అవుతున్న ఇతర నాయకుల లో కొందరి తో ద్వైపాక్షిక సమావేశాల ను నిర్వహిస్తాను.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

తిరుచ ప్రకటన సం. VSKP-ELECTG-22-23-WC-15, తేది: 13.09.2022

పని పేరు: నిత్యావసరాల వస్తువు మరియు ఎలక్ట్రికల్ యొక్క ఆటోమేషన్.

టెండరు విలువ: ₹ 48,96,768.74, పని సెక్యూరిటీ: ₹ 97,900/-, పని పూర్తి చేయు కాలం: 180 రోజులు.

టెండరు దాఖలుకు తేదీ & సమయము: 10.10.2022 1330 గంటలకు, టెండరు తెరచు తేదీ మరియు సమయం: 10.10.2022 1600 గంటలకు

ఈ టెండరునకు మార్గదర్శకాలు మరియు మరిన్ని వివరములు మరియు పైన తెలిపిన పనులకు సంబంధించిన పూర్తి వివరములు ఆన్‌లైన్ టెండర్ నోటిఫికేషన్‌లో అందుబాటులో ఉన్నాయి.

టెండరు పూర్తి వివరములు మరియు పైన తెలిపిన పనులకు సంబంధించిన సవరణలు/వివరణలు ఉంటే వాటిని దయచేసి వెబ్‌సైట్ http://www.ireps.gov.in లో చూడగలరు.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (ఓ), వాల్తేర్

PR-502/N/22-23

ఈస్ట్ కోస్ట్ రైల్వే

టెండరు ప్రకటన సం. VSKP-ELECTG-22-23-WC-18, తేది: 09.09.2022

పని పేరు: వాల్తేరు డివిజన్ లంతటా విద్యుత్ సరఫరా పర్యవేక్షణ మరియు పెంపొందించుట.

టెండరు విలువ: ₹ 66,45,402/-, పని సెక్యూరిటీ: ₹ 1,32,900/-, పని పూర్తి చేయు కాలం: 120 రోజులు.

టెండరు దాఖలుకు తేదీ & సమయము: 10.10.2022 1330 గంటలకు, టెండరు తెరచు తేదీ మరియు సమయం: 10.10.2022 1600 గంటలకు

ఈ టెండరునకు మార్గదర్శకాలు మరియు మరిన్ని వివరములు మరియు పైన తెలిపిన పనులకు సంబంధించిన పూర్తి వివరములు ఆన్‌లైన్ టెండర్ నోటిఫికేషన్‌లో అందుబాటులో ఉన్నాయి.

టెండరు పూర్తి వివరములు మరియు టెండరు దాక్యుమెంట్లు ఆన్‌లైన్ పోర్టల్ www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (ఓ), వాల్తేర్

PR-498/N/22-23

వార్డ్‌రోబ్‌ను సరికొత్తగా అప్‌గ్రేడ్ చేసుకునేందుకు లివైస్ ఎక్ట్ దిపిక పదుకునే సీజన్ 3 లాంచ్ చేసిన లివైస్

ముంబయి, (విశాఖ సమాచారం): బ్రెండీ ఫ్యాషన్ అనగానే అందరికీ గుర్తుకు వచ్చే పేరు లివైస్. ఎప్పటికప్పుడు ఫ్యాషన్ ప్రియుల బ్రెండ్‌కు తగ్గట్లుగా సరికొత్త ఔట్‌ఫిట్‌ను అందించే లివైస్ ఇప్పుడు 90ల నాటి ఫ్యాషన్‌తో ఇన్‌స్పైర్ అయి కొత్త స్టైలను పరిచయం చేస్తోంది. దీంతో ఇప్పుడు బ్యాగీ మోడల్‌లో సిల్హౌట్‌లు తిరిగి వచ్చినందున బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపిక కూడా సంతోషం వ్యక్తం చేసింది. అందకేకుండా సీజన్ 3 ద్వారా డెనిమ్‌ను మించినటువంటి ఎలివేటెడ్ సరికెత్త ఫ్యాషన్, స్ట్రీటివేర్-ఇన్‌స్పైర్డ్ మరియు రిలాక్స్‌డ్ ఫిట్‌లకు ఇప్పుడు మారుతోంది.

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ లివైస్ స్టార్ అంబాసిడర్ దీపిక పదుకునే చాలా సింపుల్‌గా మరియు లాంగ్‌గా కన్పించేలా ఉండేందుకు స్ఫూర్తి పొందింది, తద్వారా సరదాగా గడపడం, రిలాక్స్‌గా ఉండటం ఈ ఔట్‌ఫిట్‌తో సాధ్యం అవుతుంది. అలాగే వార్డ్‌రోబ్‌తో పాప్ టింట్‌లను కలిసేలా చూసే కలెక్షన్‌తో ఈ సీజన్‌ను సెట్ చేస్తుంది.

ఈ సందర్భంగా దీపిక పదుకునే మాట్లాడింది. ఆమె మాట్లాడుతూ"" "నేను ఎప్పుడూ పదులుగా మరియు తేలికైన సిల్హౌట్‌లు వేసుకునేందుకు అనక్ష చూపిస్తాను. మేము ఇప్పటివరకు చేసిన 3 సీజన్‌లలో, ఇది నాకు అత్యంత ఇష్టమైనది మరియు వారి వార్డ్‌రోబ్‌తో చాలా ఆనందించడానికి ఇది ప్రజలను ప్రేరేపిస్తుందని నేను ఆశిస్తున్నాను అని అన్నారు.

ఫ్లిప్‌కార్ట్ విక్రేతలు ఫ్లిప్‌మ్యామ్ పై బలంగా వృద్ధి చెందుతూనే ఉన్నారు ఈ ఫ్లిప్‌మ్యామ్ గతి సంవత్సరంతో పోలిస్తే 220% వృద్ధి చెందారు

బెంగళూరు, (విశాఖ సమాచారం): భారతదేశంలో దేశీయంగా వృద్ధి చెందిన ఈ-కామర్స్ మార్కెట్ ప్రాంగణం ఫ్లిప్‌కార్ట్ గత సంవత్సరంతో పోలిస్తే గణనీయంగా 220% వృద్ధిని తమ ప్లాట్‌మామై నూతన సెల్లర్ భాగస్వాముల పరంగా నమోదు చేసింది. దాదాపు 11 లక్షల వ్యాపారాలు (పాస్ట్‌తో సహా) ఈ పండుగ సీజన్లో పాల్గొంటున్నాయి. భారతీయ ఎంఎస్ఎంఇలు, చిరు వ్యాపార సంస్థలు, వ్యాపార సంస్థలు నేడు ఫ్లిప్‌కార్ట్ మరియు పాప్‌లను ఓ నమ్మకమైన భాగస్వామిగా చూస్తున్న విధానాన్ని ఇది వెల్లడిస్తుంది. ఈ వ్యాపార సంస్థలు తమ వ్యాపారాలను ఆధునీకరించడంతో పాటుగా డిజిటలీకరించడానికి ఈ-కామర్స్ శక్తిని ఆధార పడటంతో పాటుగా తమ మార్కెట్ చేరికను మెరుగు పరుచుకుని, తమ ఆదాయము వృద్ధి చేసుకుంటున్నాయి.

ఈ ఫ్లాట్‌మామ్ విక్రేతలు భారతదేశపు నలుమూలల నుంచి ఉన్నారు. వీరిలో మెట్రో నగరాలతో పాటుగా టియర్ 2, టియర్ 3 నగరాలు మరియు పట్టణాల నుంచి సైతం ఉన్నారు. ఈ ప్లాట్‌మామ్ పై అధిక శాతం విక్రేతలు లైఫ్ స్టైల్, బుక్స్, జనరల్ మర్చంటైజ్ మరియు హోమ్‌హెల్త్ (బీజిఎంహెచ్) విభాగంలో ఉత్పత్తులను అందిస్తున్నారు. ఈ సంవత్సరారంభంలో, ఫ్లిప్‌కార్ట్ ఈ పరిశ్రమలో మొట్టమొదటిసారిగా విధాన పరమైన మార్పులను చేయడంతో పాటుగా సమ్మిళిత ఈ-కామర్స్ పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తోంది.

అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ తో పండగల సంబరానికి సిద్ధంగా ఉండండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): Amazon.in పండగ కార్యక్రమం, ద అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ (జిఐఎఫ్) 2022 సెప్టెంబర్ 23, 2022 నుండి అరంభమవుతుంది. ప్రైమ్ సభ్యులకు త్వరగా అందుబాటులోకి వస్తుంది. లక్షలాది స్మాల్ మీడియం బిజినెస్ (ఎస్ఎంబీలు) నుండి విస్తృత శ్రేణి ఉత్పత్తులు పై ఇంతకు ముందు ఎన్నడూ చూడని డీల్స్ కస్టమర్స్ అనందించవచ్చు. జిఐఎఫ్ 2022 అమేజాన్ లాంచ్ పాడ్, అమేజాన్ సహేలీ, అమేజాన్ కారిగర్ వంటి వివిధ ఇతర కార్యక్రమాలు క్రీంద, వివిధ భారతీయ మరియు అంతర్జాతీయ బ్రాండ్ల శ్రేణులలో అమేజాన్ విక్రేతలు నుండి జిఐఎఫ్ 2022 కంటా ఉత్పత్తులను ప్రదర్శిస్తుంది.

ప్రకటన పై వ్యాఖ్యానిస్తూ, అమేజాన్ ఇండియాలో మనీష్ తివారి, కంట్రీ మేనేజర్, ఇండియా కంజ్యూమర్ బిజినెస్ ఇలా అన్నారు, "దేశీయ మరియు అంతర్జాతీయ బ్రాండ్స్, 2 లక్షల స్థానిక స్టార్స్ నుండి ఉత్పత్తులు, సంప్రదాయబద్ధమైన కళాకారులు మరియు నేత పనివారు మరియు వివిధ స్టార్టప్స్ నుండి నవీన ఆఫరింగ్స్ యొక్క విస్తృత శ్రేణి ఎంపికని అందించే లక్షలాది విక్రేతలతో మేము కస్టమర్స్ కు సేవలు అందించడానికి ఉత్సాహంగా ఉన్నాము. అమేజాన్ గ్రేట్ ఇండియా ఫెస్టివల్ ఎలక్ట్రానిక్స్, కిరాణా సరుకులు, ఫ్యాషన్ మరియు బ్యూటీ, రోజువారీ అవసరాలు మరియు ఇంకా ఎన్నో వాటి నుండి కస్టమర్స్ భారతదేశం నుండి తమ పెద్ద ఎంపిక నుండి కస్టమర్స్ షాపింగ్ చేసే అవకాశం ఇస్తుంది. భారతదేశంలో సేవలు అందించగలిగే ఏస్ కొద్ది అన్నింటికీ 2,000కి పైగా కొత్త ఉత్పత్తులు ఆరంభించడానికి మరియు వేగం మరియు భద్రతలతో ఉత్పత్తులను తెలివరే చేయడానికి ప్రముఖ బ్రాండ్స్ తో భాగస్వామం చెందడానికి మేము ఆనందిస్తున్నాము.

కమిషనర్ లక్ష్మీషా ను సన్మానించిన కార్పొరేటర్ కెల్లా సునీత

ఆరిలోవ, (విశాఖ సమాచారం): గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్. లక్ష్మి షా బదిలీ అవుతున్న నేపథ్యంలో జీవీఎంసీ మీటింగ్ హాల్ లో జరిగిన ఆత్మీయసన్మానం కార్యక్రమంలో భాగంగా 13 వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి అభినందించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ కాఫీ విత్ కార్పొరేటర్ వంటి వినూత్న కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుట్టారని, తక్కువ వ్యవధిలోనే విశాఖలో ప్లాస్టిక్ నిషేధం అమలుకు విశేష కృషి జరిపారన్నారు. సాక్ష్యాత్తు దేశ ప్రధాని మోడీయే తన మనసులో మాటను విశాఖపై ప్రశంసల జల్లు కురిపించారంటే దానికి కారణం లక్ష్మీషానేనన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లోనూ మరోమారు మంచి ర్యాంకు సాధిస్తామనే ఆశ ఉందని స్పష్టం చేశారు.

నగరంలో తనదైన ముద్ర వేసిన కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించి మంచి పేరు పొందిన ఐఏఎస్ అధికారి డాక్టర్ జి. లక్ష్మీశ అని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో బదిలీపై వెళ్తున్న జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ ఆత్మీయ సన్మాన సభలో డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టుమారి సతీష్, అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లు, కార్పొరేటర్లు, జివిఎంసి ఉన్నతాధికారులు, ఇతర అధికారులు తో కలసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించి, తనదైన ముద్ర వేసిన అధికారి మన లక్ష్మీశ అని, పరిపాలనలో నూతన ఒరవడి సృష్టించి, కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ల అందరికీ మాట్లాడే సమయం సరిపోలేదని గ్రహించి ''కాఫీ విత్ కార్పొరేటర్స్'' అనే కార్యక్రమాన్ని చేపట్టి వార్డులని ప్రతి సమస్యను పరిష్కరించారని, ప్రతి కార్పొరేటర్ ను ఆత్మీయంగా పేరు పెట్టి పలకరించిన అధికారి అని, విశాఖ నగరాన్ని ప్లాస్టిక్ ఫ్రీ సిటీగా చూడాలనే సంకల్పంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను జూన్, 5వ తేదీన "పర్యావరణ" దినోత్సవ సందర్భంగా ప్లాస్టిక్ ను నిషేధించారని, ప్లాస్టిక్ నిర్మూలనకు నిత్యం ప్రజలలో చైతన్యం కల్పించి విశాఖ నగర కీర్తిని దేశ ప్రధాని నోట పలికించిన ఘనత డాక్టర్ జి. లక్ష్మీశ దే అని తెలిపారు. నగర భుజకి తో పాటు, విశాఖ సుందర బీచ్ లోని వ్యర్థాల నిర్మూలనకు కంకణం కట్టి ఒకే రోజు 28 కిమీ బీచ్ తిరిగి 22 వేల మంది వాలంటీర్లతో శుభ్రం చేయించి ప్రపంచ రికార్డులో పాటూ రాష్ట్ర ముఖ్యమంత్రి నై. ఎస్. జగనామోహన్ రెడ్డి ని సంతృప్తి పరచి, రాష్ట్ర మొత్తం ప్లాస్టిక్ బ్యానర్లను నిషేధిస్తున్నట్లు ముఖ్యమంత్రి చే ప్రకటన చేయించిన న ఘనత కూడా లక్ష్మీశ దే అని తెలిపారు. ఇటువంటి అధికారి బదిలీపై వెళ్తున్నందుకు బాధగా వున్నా, ఆనందంగా వుందని త్వరలోనే జిల్లా కలక్టర్ గా విశాఖపట్నానికి రావాలని ఆశిస్తున్నానని తెలిపారు.

అనంతరం జియ్యని శ్రీధర్ మాట్లాడుతూ విశాఖ నగరానికి ఒక గుర్తింపు చేచ్చిన అధికారి బదిలైపై వెళ్తున్నప్పటికీ, ఆయన సేవలు ఓకే జిల్లాకే కాక రాష్ట్రంలో 26 జిల్లాలకు అవసరమని భావించిన ముఖ్యమంత్రి ఆయనకు మరిన్ని బాధ్యతలను అప్పజెప్పారని, ఆయన ఎప్పుడూ వున్నత స్థాయిలో వుండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఏది మంచి, ఏది చెడ్డ అనే విషయాలను కమిషనర్ నుంచి మేము నేర్చుకున్నామని, నిత్యం వర్షలలో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించడం, ముందున్న వ్యక్తిని ఆయన ఏ స్థాయిలో వున్నా ఆ స్థానానికి న్యాయం చేసారని డిప్యూటీ మేయర్ కట్టుమారి సతీష్ పేర్కొన్నారు. అందర్నీ పేరుపెట్టి ఆప్యాతతో పలకరించి తక్కువ కాలంలో విశాఖ నగరాన్ని పరుభుత్వ నగరాలలో ఒక నగరంగా తీర్చిదిద్దారని త్వరలోనే ఆయన ప్రిన్సిపాల్ కార్యదర్శిగా చూస్తామని ఆశిస్తున్నాము. వైస్‌ఆర్ సిపి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస రావు తెలిపారు. అన్ని పార్టీలవి ఆటలు ఆడించి, అందరినీ ఏకం చేసిన అధికారిని, నగరాభివృద్ధితో పాటూ ప్రజల అభిమానాన్ని చూరగొన్న అధికారిని టిడిపి ఫ్లోర్ లీడర్ పల్లా శ్రీనివాస రావు తెలిపారు. జాతీయ స్థాయిలో విశాఖ నగరానికి ఒక గుర్తింపు తెచ్చిన డైనమిక్ అధికారి, 25 లక్షల మంది ప్రజల మన్ననలను పొందారని సిపిఐ లీడర్ స్టాలిన్ తెలిపారు. 11 నెలలు వ్యవధిలో నగర ప్రజలను అర్థం చేసుకొని కార్పొరేటర్లతో అధికారిగా కాకుండా స్నేహపూర్వకంగా మెలిగి, ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేసిన ఘనత ఆయనదేనని సిపిఐఎం ఫ్లోర్ లీడర్ బి. గంగారావు పేర్కొన్నారు. 100 రోజులలో ప్రజలకు ప్లాస్టిక్ పై అవగాహన కల్పించి, నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ లేకుండా చేసిన అధికారి లక్ష్మీశనే అని జనసేన ఫ్లోర్ లీడర్ వనంత పేర్కొన్నారు. తదుపరి కమిషనర్ చేసిన కృషిని పలువురు కార్పొరేటర్లు అధికారులు ప్రశంసించారు.

అనంతరం కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ విశాఖ ప్రజలు, ప్రజా ప్రతినిధులు చాలా మంచివారని, అధికారులు ఏ పని తలపెట్టినా అందుకు అందరు వారి సహకారాలు ఏనలేనివని, ప్రజలు, అధికారుల సహకారం లేనిదే ఏ అధికారి పని చేయలేరని అందుకు సహకరించిన ప్రైవేట్, ప్రభుత్వ సెక్టార్ అధికారులకు, వ్యాపార సంస్థల యాజమానులకు, విద్యా సంస్థల యాజమాన్యానికి, ఆర్.డబ్ల్యూ.ఎస్, ఎన్జిఓస్, స్వచ్ఛ అంబాసిడర్లు, చైర్ పర్సన్, జల్లా ప్రజా ప్రతినిధులు అందరికీ ముఖ్యంగా ప్రజలకు, పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు.

సీజీసీ కళాకారుల ప్రదర్శనలతో రంగుల హరివిల్లు గా కర్తవ్య పథ్

విజయవాడ, (పీఐబీ): సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకి చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ఆధ్వర్యంలో జరుగుతున్న సాంస్కృతిక ప్రదర్శనలు ప్రజలను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. కర్తవ్య పథ్ ప్రారంభోత్సవం మరియు నేతాజి సుభాష్ చంద్రబోస్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని నెలరోజుల పాటు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ కి చెందిన సాంగ్ అండ్ డ్రామా విభాగం కళాకారులు వినోదం, విద్య తో కూడిన సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు ప్రదర్శిస్తున్నారు. సంగీతం, నృత్యం, వీధి నాటకాలు, వినోద కార్యక్రమాలు, ప్రదర్శనలు ప్రజలను మంత్రముగ్ధులను చేస్తున్నాయి.

స్టెప్ ప్లేజా ఓపెన్-ఎయిర్ వేదికపై జరిగే కార్యక్రమాలను ప్రతిరోజూ సూర్యాస్తమయం తర్వాత అన్ని వయసుల వారు ఉచితంగా చూడవచ్చు. రాత్రి 8 గంటల వరకు కార్యక్రమాలు జరుగుతాయి. .

వారాంతాల్లో కార్యక్రమాలు మరింత ఆకర్షణీయంగా నిర్వహించబడుతూ జరుగుతుంది. భారతదేశం గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే విధంగా ఆధునిక మేళవింపులో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహిస్తారు.

వినోదంతో కార్యక్రమాల ద్వారా ప్రజలకు సమాచారం అందించి వారిని చైతన్యవంతులను చేయాలన్న లక్ష్యంతో వినూత్నంగా కార్యక్రమాలను రూపొందించడం జరిగింది. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ప్రజలు సులువుగా అర్థం చేసుకునే విధంగా సాంస్కృతిక, వినోద కార్యక్రమాలను సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ రూపొందించింది. 17 సెప్టెంబర్ 2022న నిర్వహించనున్న రక్తదన్ అమృత్ మహోత్సవ్ (రక్తదాన కార్యక్రమం) వంటి ముఖ్యమైన కార్యక్రమాలపై కూడా సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

భారతదేశ ఘనమైన సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించేందుకు వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారుల బృందాలు ప్రత్యేక ప్రదర్శనలు ఇస్తాయి. ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసి వారికి వైవిధ్యంతో కూడిన వినోదాన్ని అందించేందుకు కథక్, ఒడిస్సి లాంటి జానపద ప్రదర్శనలు ఉంటాయి. ఇండియా గేట్ ను సందర్శించే సందర్శకుల కోసం శాస్త్రీయ వాయిద్య సంగీత ప్రదర్శనలు కూడా ఏర్పాటయ్యాయి. దేశభక్తి గీతాలు మరియు స్వాతంత్ర్య ఉద్యమం ఆధారంగా రూపొందిన సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' నందేశాన్ని మరింత ఎక్కువగా వ్యాప్తి చేయనున్నాయి.

ఇండియా గేట్ వద్ద నేతాజి విగ్రహాన్ని ఆవిష్కరించడానికి ఏర్పాటైన కార్యక్రమంలో నేతాజి సుభాష్ చంద్రబోస్‌పై పాడే పాటలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. జాతియ పీరుడికి నివాళిగా ప్రతి ప్రదర్శన బోస్ ఇండియన్ నేషనల్ ఆర్మీ కవాతు పాట అయిన "కదం కదమ్ బఢయే జా" పాటతో ముగుస్తుంది.

నేతాజి జీవితం మరియు ఆదర్శాలపై రూపొందిన స్కిట్‌లు, పిధి నాటకాలు, నృత్య నాటికలు మొదలైనవి నెల రోజుల పాటు ప్రజలను అలరించనున్నాయి. ఈ ఏడాది గాంధీ జయంతి వేడుకల్లో భాగంగా ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహణకు రంగం సిద్ధం అవుతోంది. ప్రదర్శనలకు భారీ ఎత్తున హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని భాగస్వాములు కావాలని ప్రజలందరినీ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆహ్వానిస్తోంది.

సాంప్రదాయ విగ్రహాల విజేతలకు బహుమతి ప్రదానం

అనకాపల్లి, (విశాఖ సమాచారం): వినాయక మహోత్సవం పురస్కరించుకొని పట్టణంలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సాంప్రదాయ విగ్రహాలు వినాయక ఉత్సవ నిమజ్జన కమిటీ చైర్మన్ ఆడారి కుమారస్వామి ఆధ్వర్యంలో బహుమతుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. బుధవారం రాత్రి స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దనున్న వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ భవనంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో స్థానిక జగన్నాథ థియేటర్ వద్ద శ్రీ సంపత్ వినాయక కమిటీ ఏర్పాటు చేసిన విగ్రహానికి ప్రథమ బహుమతి, కళాకారుల సంఘం రామకృష్ణ థియేటర్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన విగ్రహానికి ద్వితీయ బహుమతి , నర్సింగరావుపేట వద్ద శ్రీ శారద బాలగణపతి యువజన సేవా సంఘం విగ్రహానికి తృతీయ బహుమతులు లభించాయి.వీటితోపాటు మరో ఏడు కమిటీలు ఏర్పాటుచేసిన సాంప్రదాయ విగ్రహాలకు కన్సలేషన్ బహుమతులు కమిటీ ప్రకటించింది. విజేతలకు వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కాంట్రిగేల విష్ణుమూర్తి చేతుల మీదుగా బహుమతులు అందజేసి సత్కరించారు.. సెట్టింగులలో విజేతలకు ప్రముఖ దంత వైద్యులు పండూరి.గణేష్, కమిటీ వైస్ చైర్మన్ మల్ల సురేంద్ర ముఖ్య పర్యవేక్షకులుఅరెపు. కామేష్ చేతుల మీదగా బహుమతులు అందజేశారు. వ్యానరచన పోటీలలో విజేతలకు వినాయక ఉత్సవ నిమజ్జనోత్సవం కమిటీ చైర్మన్ ఆడారి కుమారస్వామి చేతుల మీదుగా బహుమతులు అందజేశారుఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న డాక్టర్ కె .విష్ణుమూర్తి మాట్లాడుతూ శారదా నది వినాయక ఘాట్ వద్ద భక్తులకు ఏ అసౌకర్యం కలగకుండా భక్తులకు సౌకర్యాయి ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్న వినాయక కమిటీకీఅభినందనలు తెలియపరిచారు. నూకాంబిక దేవస్థానం ఈవో బి.నగేష్ మాట్లాడుతూ. వినాయక ఉత్సవ నిమజ్జనోత్సవ కమిటీ ఆవిర్భావం నుంచి పర్యావరణ పరిరక్షణ కోసంమట్టి గణపతులను ఏర్పాటు చేయాలని చేస్తున్న పోరాటం విజయవంతమైందన్నారు . కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు ఆళ్లవాగీశ్వరరావు కే యం. నాయుడు, ఏ సోమశేఖర్ నాయక్ . కొణతాల.హరనాథ్ బాబు. అల్లు శ్రీనివాస బాబు, గెైవరి రాజు,కర్రి భరత్ బొడ్డేడ. ఈశ్వర్, మల్ల .భోగ లింగం. కోయిలాడ. గణేష్, దానరి సంతోష్ ,బొడ్డేడ బుజ్జి, పెంటకోట వరప్రసాద్, బి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

రైళ్ల రద్దు

గాజువాక, (విశాఖ సమాచారం):

1. 23.09.2022 నుండి 30.09.2022 వరకు సంబల్పూర్ నుండి బయలుదేరే రైలు నంబర్. 18301 సంబల్పూర్-రాయగడ ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడుతుంది.

2. తిరుగు దిశలో 23.09.2022 నుండి 30.09.2022 వరకు రాయగడ నుండి బయలుదేరే రైలు నెం. 18302 రాయగడ-సంబల్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడుతుంది.

3. 23.09.2022 & 25.09.2022 తేదీలలో సంబల్పూర్ నుండి బయలుదేరే రైలు నెం. 20809 సంబల్పూర్-నాందేడ్ పీక్ ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడుతుంది.

4. తిరుగు దిశలో 24.9.2022 & 26.09.2022 తేదీలలో నాందేడ్ నుండి బయలుదేరే రైలు నం.20810 నాందేడ్-సంబల్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడుతుంది.

5. 25.09.2022 & 29.09.2022 తేదీలలో టాటా నగర్‌లో బయలుదేరే రైలు నెం. 18189 టాటా-ఎర్నాకులం పీక్ ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడుతుంది.

6. తిరుగు దిశలో 25.09.2022 & 28.09.2022 తేదీలలో టాటా నగర్ నుండి బయలుదేరే రైలు నెం. 18190 ఎర్నాకులం-టాటా ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడుతుంది.

రైళ్ల మళ్లింపు:

1. 24.09.2022న తాంబరం నుండి బయలుదేరే నం. 12375 తాంబరం-జసిడిహా రైలు విజయనగరం- ఖుర్దా రోడ్-నారాజ్ మార్తాపూర్- అంగుల్- సంబల్‌పూర్ మీదుగా దారి మళ్లించబడిన మార్గంలో నడుస్తుంది.

2. 28.09.2022న జసిడిహా నుండి బయలుదేరే రైలు నెం. 12376 జసిడిహా-తాంబరం ఎక్స్‌ప్రెస్ సంబల్‌పూర్ మీదుగా దారి మళ్లించిన మార్గంలో నడుస్తుంది. అంగుల్- నారాజ్ మార్తాపూర్- ఖుర్దా రోడ్-విజయనగరం.

రైళ్ల స్వల్ప మ్యానింపు:

1. 22.09.2022 నుండి 30.09.2022 వరకు హౌరా నుండి బయలుదేరే రైలు నంబర్. 18005 హౌరా-జగదల్‌పూర్ సామలేశ్వరి ఎక్స్‌ప్రెస్ సంబల్‌పూర్‌లో స్వల్పంగా ముగించబడుతుంది.

తిరుగు దిశలో రైలు నెం. 18006 జగదల్‌పూర్-హౌరా సామలేశ్వరి ఎక్స్‌ప్రెస్ జగదల్‌పూర్‌కు బయలుగా సంబల్‌పూర్ నుండి 23.09.2022 నుండి 01.10.2022 వరకు బయలుదేరుతుంది.

రైలు కార్యకలాపాలు మరియు భద్రతను మెరుగుపరచడానికి ఈ పనులు చాలా అవసరం కాబట్టి ప్రజలు మార్పులను గమనించి, రైల్వేలకు సహకరించాలని అభ్యర్థించారు. కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాము.

జిల్లా పురోహిత సంఘం కార్యదర్శిగా సంపత్ కుమార్ శర్మ

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అర్చక పురోహిత సంఘం నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు విశాఖ జిల్లా పాలకమండలి కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు రవూరి సుబ్రమణ్యం, జిల్లా అధ్యక్షులు అంబటిపూడి సుధీర్ కుమార్ శర్మ, కార్యదర్శి మావుడూరు సంపత్ కుమార్ శర్మ, ఉపాధ్యక్షులు పట్నాల హరిప్రసాద్, నోర్ల కామేశ్వర శర్మ, ఎస్ . ప్రశాంత్, అధికార ప్రతినిధి దుర్వాసుల రామశాస్త్రి శర్మ, ఉప కార్యదర్శి బి .హెచ్ కార్తికేయ శ్రీనివాస్ శర్మ , సీ.హెచ్ కేశవాచార్యులు, బి. ఆర్ .కుమార్ శర్మ , కోశాధికారి మురపాక అనిల్ కుమార్ శర్మ , ఉప కోశాధికారి ఇప్పిలి వెంకట రామకృష్ణ. డి .కళ్యాణ్ శర్మ , ఇన్ ఛార్జ్ పి. అరుణ్ కుమార్ శర్మ , వర్కింగ్ కమిటీ ఎల్ . కామేశ్వర శర్మ,వై . సంపత్ కుమార్ శర్మ , గంటి కిరణ్ కుమార్, బూరెల శ్రీనివాస్ శర్మ, క్రమశిక్షణ కమిటీ స్వయం పాకాల రామకృష్ణ , పీఠమో కోఆర్డినేటర్ మావుడూరు ఉదయ్ కుమార్ శర్మ , కమిటీ సభ్యులు గురునాథ్ శర్మ, వి. మంత్రి , జ. భాస్కర్ శర్మ , ఎం . నరసింహమూర్తి, సమన్వయ కర్త జె. వి. ఎస్ ప్రసాద్ శర్మ , న్యాయ సలహాదారులు హనుమత్ ప్రసాద్, గౌరవ సంపాదకులు వి.ఎస్. ఎల్ . నరసింహ శర్మ ను ఎన్నుకున్నారు.

2024లో విపక్షాల ప్రధానమంత్రి అభ్యర్థి ఖరారు?

రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఈసారి ఎట్టి పరిస్థితుల్లోను మోడీ-షా నాయకత్వంలోని ఎన్డీయే కూటమి అధికారంలోకి రాకూడదనే పట్టుదలతో ప్రాంతీయ పార్టీలున్నాయి. ఇప్పటికే ఎన్డీయే క్రమేపీ బలహీనపడుతూ వస్తోంది. ఆ కూటమిలో చెప్పుకోదగ్గ పార్టీ లేకుండా పోయింది. అయినా సాంతంగా 272 సీట్లు సాధించడంపైనే కమల దళం దృష్టిపెట్టి అందు కనుగుణంగా పనిచేసుకుంటూ వెళు తోంది. తాజాగా విపక్షాల తరపున ప్రధానమంత్రి అభ్యర్థి ఖరారయ్యారనే వార్తలు వస్తున్నాయి.సాంతంగా మెజారిటీ సాధించలేని స్థితికి కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ సాంతంగా 272 సీట్లు సాధించగలిగే పరిస్థితి లేదు. రాహుల్ గాంధీ ప్రస్తుతం 'భారత్ జోడో యాత్ర' చేస్తున్నారు. సీనియర్లు ఒక్కొక్కరుగా పార్టీని వదిలి వెళ్లిపోతున్నారు. దీంతో బలమైన ప్రాంతీయ పార్టీలను ఒక కూటమిగా ఏర్పాటు చేయడానికి ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ముందుకు వస్తున్నారు. మహారాష్ట్రలో శరద్‌పవార్ ఎన్‌సీపీ, బెంగాల్‌లో మమతా బెనర్జీ తృణమూల్ కాంగ్రెస్, తెలంగాణలో టీఆర్ఎస్, కర్ణాటకలో జేడీఎస్, ఢిల్లీలో ఆప్, తమిళనాడులో డీఎంకే, ఏపీలో వైసీపీ, ఒడిశాలో బిజూ జనతాదళ్, ఉత్తరప్రదేశ్‌లో ఎస్పీ, బిహార్‌లో జేడీయూ, ఆర్జేడీ తదితర పార్టీలను ఒకేగాటన కట్టడానికి ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి.నితీష్ కుమార్ తో రెండుగంటలకు పైగా చర్చలు ఈ బాధ్యతను ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ తీసుకున్నట్లుగా సమాచారం. ఇందులో భాగంగానే ఆయన బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌ను కలిసి రెండుగంటలకు పైగా చర్చించారు. రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీయేతర పార్టీలను మార్చేస్తున్న తీరు, ఎమ్మెల్యేల కొనుగోలు తదితర అంశాలపై చర్చ జరిగింది. ఇదే విషయమై ప్రశ్నించినప్పుడు నితీష్ కుమార్ పీకేనే అడగమని సమాధానమిచ్చారు. తమ మధ్య ఎటువంటి విభేదాలు లేవన్నారు. జేడీయూ నుంచి పీకేను నితీష్ బహిష్కరించిన విషయం తెలిసిందే.

వివేకా కేసులో చేతులెత్తేసిన సీబీఐ

ఏపీలో మూడేళ్ల క్రితం పెను సంచలనం రేపిన మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో సీబీఐ దర్యాప్తు కూడా సంచలనాలు రేపుతోంది. దర్యాప్తులో కీలక అంశాలు వెలుగుచూస్తున్న వేళభ్యంలో దీన్ని బయటపెడుతున్న సీబీఐ అధికారులపై కూడా కేసుల పరంపర మొదలైంది. ముఖ్యంగా ఈ కేసులో దర్యాప్తులో కీలకంగా ఉన్న సీబీఐ ఏఎస్పీ రామ్ సింగ్ ను టార్గెట్ చేస్తూ ప్రైవేటు కేసులు దాఖలవుతున్నాయి. దీనిపై హైకోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది.వివేకా కేసులో ట్విస్టులు మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యకేసు దర్యాప్తులో ట్విస్టులు కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఈ కేసులో సీబీఐ కనిపెట్టిన అంశాల ఆధారంగా దర్యాప్తు ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నా ఆటంకాలు తప్పడం లేదు. దీంతో సీబీఐ కూడా ఈ వ్యవహారంలో ముందుకు సాగలేని పరిస్థితులు తలెత్తుతున్నాయి. గత కొన్ని నెలలుగా సీబీఐ నిందితులుగా గుర్తించిన వారిలో కొందరిని రిమాండ్ కు పంపింది. మరికొందరి వాంగ్మూలాలు తీసుకుని వదిలిపెట్టింది. వీరిలో కొందరు విచారణకు హాజరుకమ్మని సీబీఐ కోరితే హాజరుకాకుండా సీబీఐపైనే ప్రైవేటు పిటిషన్లు దాఖలు చేస్తున్నారు. ఈ వ్యవహారం మరో ట్విస్ట్ గా మారుతోంది.సీబీఐపై ప్రైవేటు ఫిర్యాదులు వివేకా హత్య కేసులో సీబీఐ విచారణకు హాజరుకావాలని నిందితుల్ని కోరింది. అయితే విచారణకు వెళ్లిన కొందరు ఇందులో తమకు అనుకూలంగా వాంగ్మూలం చెప్పాలని సీబీఐ అధికారులు వేధిస్తున్నారంటూ ఆరోపించారు. ఇదే అంశంపై దిగువ కోర్టుల్లో సీబీఐ అధికారి రామ్ సింగ్ పై చర్యలు కోరుతూ ప్రైవేటు పిటిషన్లు దాఖలు చేశారు. దీంతో సీబీఐ ఆత్మరక్షణలో పడాల్సి వచ్చింది. ఈ వ్యవహారంపై గతంలోనే హైకోర్టును ఆశ్రయించిన సీబీఐకి మధ్యంతర ఉత్తర్వులతో తాత్కాలిక ఊరట దక్కింది. అయితే ఈ వ్యవహారం మరోసారి హైకోర్టు ముందుకు వచ్చింది.

వివేకా కేసు దర్యాప్తుచేస్తున్న సీబీఐ అధికారి రామ్ సింగ్ పై దిగువ కోర్టుల్లో నిందితులు లేదా అనుమానితులు దాఖలు చేసిన ప్రైవేటు పిటిషన్లు కొట్టేయాలని హైకోర్టులో సీబీఐ పిటిషన్ వేసింది. దీనిపై విచారణ సందర్భంగా సీబీఐ న్యాయవాది కీలక వాదన వినిపించారు. విచారణకు నిందితుల్లి పిలిస్తే తమపైనే కేసులు దాఖలు చేస్తే ఇక వివేకా కేసులో దర్యాప్తు ముందుకు సాగదని హైకోర్టుకు తేల్చిచెప్పేశారు. నిందితుల వ్యవహారశైలిపై సీబీఐ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. దీంతో దిగువ కోర్టుల్లో దాఖలైన ప్రైవేటు పిటిషన్లను కొట్టేయాలని కోరింది. దీనిపై అత్యవసర విచారణ చేపట్టాలని హైకోర్టును కోరింది. అయితే హైకోర్టు మాత్రం 22వ తేదీకి ఈ పిటిషన్ విచారణ వాయిదావేసింది.

ఇంజనీర్లే నవ సమాజ నిర్మాతలు

విజయనగరం: ఇంజనీర్లే నేటి నవ సమాజ నిర్మాతలని, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. వారి కృషి ఫలితంగానే, ప్రస్తుత మనుమంతా సంతోషంగా, సౌకర్య వంతంగా జీవిస్తున్నామని చెప్పారు. భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా, ఇంజనీర్స్ డే వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ముందుగా స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం వద్దనున్న విశ్వేశ్వరయ్య విగ్రహానికి పలువురు ఇంజనీరింగ్ అధికారులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో, ఇంజనీర్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని, జెడ్‌పి ఛైర్మన్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఛైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, నర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జాతికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన అంకితభావం, దూరదృష్టి నేటి ఇంజనీర్లకు ఆదర్శమన్నారు. విశ్వేశ్వరయ్యను స్ఫూర్తిగా తీసుకొని, ఇంజనీర్లు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఇంజనీరు కేవలం ఒక ఉద్యోగి మాత్రమే కాదని, ఆయనపై ఎన్ని రకాల బాధ్యతలు ఉన్నాయని చెప్పారు. ఇంజనీర్లకు సేవా తత్పరత అవసరమని స్పష్టం చేశారు. తమ అనుభవాన్ని సమాజ అభివృద్ధికి వినియోగించాలని ఇంజనీర్లకు ఛైర్మన్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమాల్లో ఏఆర్ ఎస్ఇ జిఎస్ఆర్ గుప్త, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ బి.ఉమాశంకర్, ఆర్ అండ్ బి ఎస్ఇ వికె విజయశ్రీ, ట్రాన్స్‌కో ఎస్ఇ బి.కోటేశ్వరరావు, జెడ్‌పి డిప్యూటీ సిఇఓ రాజ్‌కుమార్, పలువురు ఇఇలు, డిఇలు, ఏఈలు, ఇంజనీర్ అసోసియేషన్ల నాయకులు పాల్గొన్నారు.

మ్యుటేషన్ల పనులు వేగవంతం చేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జగనన్న శాశ్వత భూహక్కు, మరియు భూ రక్ష (ఠి సర్వే) లో భాగంగా మ్యుటేషన్ల పనులు వేగవంతం చేయాలని సిసిఎల్ఎ కమిషనర్ సాయి ప్రసాద్ ఆదేశించారు. జగనన్న శాశ్వత భూహక్కు, మరియు భూ రక్ష (ఠి సర్వే) ప్రగతిపై వివిధ జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో విజయవాడ నుంచి గురువారం భూపరిపాలన సెక్రెటరీ అహ్మద్ బాబు తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా భూపరిపాలన కమిషనర్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ మ్యుటేషన్లు, పట్టాలకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. పలు అంశాలపై ఆయన చర్చించారు. రీసర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలన్నారు. వివాదాలు లేని భూకార్డుల రూపకల్పనకు ప్రభుత్వం ఆధునిక పరిజ్ఞానంతో భూసర్వే పనులను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి గడువులోపల రీసర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కే.ఎస్. విశ్వనాథన్ , డీఆర్వో శ్రీనివాసమూర్తి , సర్వే విభాగం సహాయ సంచాలకులు ఆర్.విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలపై దూసుకువెళ్లిన లారీ 15 గొర్రెలు మృతి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలంలోని అంతర్ రాష్ట్ర రహదారి పై రాయగడ నుండి వస్తున్న లారీ గుమడ గ్రామం వద్ద అతివేగ లారీ దూసుకు రావడంతో అటుగా వస్తున్న గొర్రెలపై ఎక్కించడంతో 15 గొర్రెలు అక్కడికక్కడే నుజ్జునుజ్జుగా మారాయి, మరో నాలుగు గొర్రెలకు కాలు విరిగినట్లు గ్రామ సర్పంచ్ యోహాన్ మీడియాకు తెలిపారు, నష్టపోయిన బాధితులు మూగజీవాలుగా మారిన గొర్రెలను చూసి బోరున విలపించారు.నష్టపోయిన బాధితులు పిట్ట ఆశోక్,పిట్ట తెడు,గుడుపురు పెంటయ్య,లబోదిబో మంటున్నారు,అయితే లారీ డ్రై వర్ గొర్రెలు ను గుద్ది అతి వేగంగా తప్పించుకునే ప్రయత్నం లో స్థానికులు గమనించి లారీ ని పట్టుకున్నారు. అయితే స్థానిక కొమరాడ ఎస్ ఐ సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ నిరోదించేందుకు రోడ్ పై నున్న గొర్రెలు ను తొలగించాలి బాధితులు స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. లారీ ఓనర్ సంఘటన స్థలానికి వస్తేనా మాకు న్యాయం జరుగుతుందని కొంతవరకు సహేమిరా అన్నారు. ఎట్టి పరిస్తుతులలో మీకు న్యాయం చేస్తానని ఎస్ ఐ భరోసా ఇవ్వగా రోడ్ పై నుంచి వాటిని తొలగించారు.ఈ అంతర్రాష్ట్ర రహదారిపై భారి నుంచి అతి భారీ వాహనాల అతివేగంగా నడపటంతో ఇటీవల పలువురు మహిళలు మరణించారు. ఉన్నతాధికారులు వాహనాల అతి వేగానికి కలేం వేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు .

స్టార్టప్ రంగంలో కలసి పనిచేద్దాం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్టార్టప్ రంగంలో కలసి పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఇజ్రాయిల్ కాన్సుల్ ఫర్ ట్రేడ్ అండ్ ఎకనామిక్స్ జోసఫ్ అవరహం అన్నారు. గురువారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో ఆయన మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. వ్యవసాయ, నీటి నిర్వహణ రంగాలలో తాము అత్యాధునిక సాంకేతికతలను వినియోగిస్తున్నామని వివరించారు. ఆసియా దేశాల నుంచి దిగుమతులు చేసుకోవడానికి తమ దేశం ఆసక్తి చూపుతోందని వివరించారు.

వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ స్టార్టప్, ఇంక్యుబేషన్, ఎంటర్‌ప్యూనర్‌షిప్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు. ఏయూలో అమెరికన్ కార్నర్, జపాన్ ఇన్ఫర్మేషన్ సెంటర్‌లు నెలకొల్పామన్నారు. అదేవిధంగా ఇజ్రాయిల్ కార్నర్‌ను నెలకొల్పాలని ఆహ్వానించారు. ఫిన్‌టెక్ రంగంలో కలసి పనిచేద్దామని స్వాగతించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సీఈఓ రవి ఈశ్వరుడు తదితరులు పాల్గొన్నారు. వర్సిటీ తరపున జోసఫ్ అవరహంను సత్కరించారు.

మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)

ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718

మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.

ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్‌స్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.

అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24x7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.

సంవత్సరానికి 5 రోజులు ఈ సుభప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.

లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24x7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు. (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24x7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్‌పీజీ స్టౌ, గిన్నెలతో సహా కిచెన్.

పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.

24x7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.

వివరములకు సంప్రదించండి.

9393949345, 8247526179

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999.